

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు




**ఆర్థికవృద్ధిలో ఏపీ అద్భుత ప్రగతి**

- రాష్ట్ర బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్

5

# పరుగందుకున్న వృద్ధి!




*2025–26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధి బలోపేతమైంది. జీఎస్‌డీపీ వృద్ధి 11.28 శాతానికి మెరుగుపడిందని ప్రకటించడం ఆనందంగా ఉంది. పరిశ్రమ రంగం వృద్ధి 12.20 శాతానికి పెరగడం, అన్ని రంగాలు సానుకూల, ఆశాజనకమైన వృద్ధిని చూపించడం మెరుగైన ప్రభుత్వ పాలనా విధానాలకు నిదర్శనం, ప్రోత్సాహకరం. ఇది మా స్పష్టమైన విధానాలు, క్రమశిక్షణ కలిగిన ఆర్థిక నిర్వహణ, అభివృద్ధిపట్ల సమష్టి నిబద్ధతకు నిలువెత్తు కొలమానమేనని చెప్పడానికి సంతోషిస్తున్నా.*

*- సీఎం చంద్రబాబు నాయుడు*

- సెకండ్ క్వార్టర్ జీఎస్డీపీ వృద్ధి 11.28 శాతం
- సెకండ్ క్వార్టర్‌లో జీవీఏ 11.30 శాతం
- రెండో త్రైమాసికంలో అద్భుత ఫలితాలు, వేగవంతం
- ఆర్థిక సంవత్సరం చివరినాటికి 17.11 శాతం జీఎస్డీపీ వృద్ధి లక్ష్యం
- 2025-26 తొలి ఆర్థిక గణాంకాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి
- స్థూల ఉత్పత్తిలో పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగాల పురోగతి
- పరకామణి చోరీ చిన్న విషయమని సమర్థింతంతతంతతంతపు ఏమిటి..?
- తప్పు చేసిన ఈవోను సస్పెండ్ చేసి... అరెస్ట్ చేయించాం
- మీడియా సమావేశంలో జగన్ వైఖరిని నిలదీసిన సీఎం చంద్రబాబు

2

## సంక్రాంతి నుంచి సంపూర్ణంగా ఆన్ లైన్ సేవలు!

- ఈ దిశగా శాఖలు సమాయత్తం కావాలి
- ఆర్టీసీ సేవలు మరింత మెరుగుకు చర్యలు
- డ్రోన్ సేవలు మరింతగా విస్తృతంకావాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

3




## పరకామణి కేసులో నిందితుడికి జగన్ అండ



- పశ్చాత్తాప పడుతుంటే.. చిన్న తప్పంటారా?
- డ్రగ్స్ కొండారెడ్డిని వెనకేసుకు రావడం బాధాకరం
- రవాణా మంత్రి మండిపల్లి

5

## కార్యకర్తలతోనే పార్టీ శక్తివంతం



- నిత్యం ప్రజలతో మమేకం కావాలి
- చంద్రబాబు, లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- మండలి విప్ వేపాడ చిరంజీవిరావు

5

## దావోస్‌కు చంద్రబాబు

- జనవరి 19 నుంచి 23 వరకూ ముఖ్యమంత్రి పర్యటన
- సీఎం వెంట మంత్రులు లోకేష్, భరత్, ముఖ్య కార్యదర్శులు

3

## తెలంగాణ పురోగతికి రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఊతం

- ఆకాంక్షించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

3

ఇండిగో వ్యవహారంలో..

## సమయస్ఫూర్తితో నిర్ణయాలు

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి ప్రధాని అభినందనలు
- ప్రయాణికులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నారని ప్రశంస
- విమర్శలను పట్టించుకోకుండా ముందుకెళ్లాలని సూచన

7

జగన్‌రెడ్డి పాలనలో

## తిరుమలలో మాఫియా రాజ్యం

- గజదొంగ..మరో దొంగను వెనకేసుకొస్తున్నారు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

6

## తప్పుడు పత్రాలతో భూమి కబ్జాకు యత్నం

- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి

6

## రాజధానిలో డబ్ల్యూబీ, ఏడీబీ బృందం పర్యటన

- క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన
- సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులతో చర్చలు

7



# పరుగందుకున్న వృద్ధి!

**సెకెండ్ క్వార్టర్ జీఎస్డీపీ వృద్ధి 11.28 శాతం - సెకెండ్ క్వార్టర్‌లో జీవీఏ 11.30 శాతం**



*గత పాలకులు విధ్వంస విలయతాండవంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. దెబ్బతిన్న వ్యవస్థలను మళ్లీ గాడినపెట్టి.. రాష్ట్ర పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. మెరుగైన పాలనా విధానాలు, పాలసీలతో కూటమి ప్రభుత్వం పడిన కష్టానికి ఫలితమే.. 2025-26 ఆర్థిక సంవత్సం రెండో త్రైమాసికంలో వృద్ధి రేటులో సాధించిన అద్భుత ఫలితాలు. ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా. ఛిన్నాభిన్నమైన వ్యవస్థను సరి చేయడం చేతకాదని పారిపోవటం లేదు. రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తాను. కూటమిపై ఉన్న నమ్మకం, విశ్వాసంతోనే భారీస్థాయిలో ప్రజలు మద్దతు పలికారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని -ప్రస్తుత ఆర్థిక గణాంకాలే చెబుతున్నాయి. రాష్ట్రంలో వృద్ధి పరుగందుకుంది. సెకెండ్ క్వార్టర్ జీఎస్డీపీ వృద్ధి 11.28 శాతంగా నమోదైంది. సెకెండ్ క్వార్టర్‌లో జీవీఏ 11.3 శాతంగా ఉంది. ఆర్థిక సంవత్సరం చివరినాటికి 17.11 శాతం జీఎస్డీపీ వృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.*

*- సీఎం చంద్రబాబు నాయుడు*

- **రెండో త్రైమాసికంలో అద్భుత ఫలితాలు, వేగవంతం**
- **ఆర్థిక సంవత్సరం చివరినాటికి 17.11శాతం జీఎస్డీపీ వృద్ధి లక్ష్యం**
- **2025-26 తొలి ఆర్థిక గణాంకాలు విడుదల చేసిన ముఖ్యమంత్రి**
- **స్థూల ఉత్పత్తిలో పరిశ్రమలు, వ్యవసాయం, సేవారంగాల పురోగతి**
- **పరకామణి చోరీ చిన్న విషయమని సమర్థింపు ఏమిటి..?**
- **తప్పుచేసిన ఈవోను సస్పెండ్ చేసి... అరెస్ట్ చేయించాం**
- **మీడియా సమావేశంలో జగన్ వైఖరిని నిలదీసిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): గత పాలకులు విధ్వంసం సృష్టించిన వ్యవస్థలను గాడిలో పెట్టి... రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నట్టు సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గతంతో పోలిస్తే మెరుగైన వృద్ధి రేటు నమోదవ్వడానికి కారణం ఇదేనన్నారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నమోదైన గణాంకాలను మీడియాకు విడుదల చేశారు. ప్రస్తుత ధరలవద్ద నమోదైన ఆర్థిక వృద్ధి, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, వ్యవసాయం, ఉత్పత్తి, సేవారంగాలు నమోదు చేసిన వృద్ధి గణాంకాలను ముఖ్యమంత్రి వెల్లడించారు. "విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. ప్రతీ త్రైమాసికం, ఆర్థిక సంవత్సరంలో సాధిస్తున్న రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ఛిన్నాభిన్నమైన వ్యవస్థను సరి చేయడం చేతకాదని పారిపోవటం లేదు. రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నాం. ప్రజల కోసం ఎంత కష్టమైనా సరే బాధ్యత తీసుకుని అభివృద్ధి చేస్తాం. కూటమిపై ఉన్న నమ్మకం, విశ్వాసంతోనే భారీస్థాయిలో ప్రజలు మద్దతు పలికారు. ప్రజలు సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశారు. ఆస్తులను, భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టుపెట్టి గతంలో అప్పులు తెచ్చారు. మూలధన వ్యయం చేయకపోవటంతో గతంలో ఎక్కడా ప్రాజెక్టులు ముందుకు వెళ్లలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని ముందుకు తీసుకెళ్లగలిగాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రాజెక్టులపై మూల ధన వ్యయాన్ని గణనీయంగా పెంచి ప్రాజెక్టులు చేపట్టాం. సుపరిపాలన ద్వారా ప్రజల వద్దకు వెళ్లాం. వాట్సాప్ గవర్నెన్సు ద్వారా ప్రజల చేతుల్లోకి పాలనను తీసుకెళ్లాం. డీఫంక్ట్ అయిన వివిధ కేంద్ర పథకాలను మళ్లీ పునరుద్ధరించాం. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను మళ్లీ రివైవ్ చేయగలిగాం. గత పాలకులు పీక్ లోడ్ సమయంలో బహిరంగ మార్కెట్‌లో విద్యుత్‌ను యూనిట్‌కు రూ.15 చొప్పున కొనుగోలు చేసిన పరిస్థితి. పీపీఏల రద్దుతో విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజాధనానికి నష్టం కలిగించారు. ఈ వ్యవస్థలన్నీ గాడిలో పెట్టి ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ముందుకు వెళ్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా వ్యవస్థలను నిలబెట్టి ముందుకు తీసుకెళ్తున్నాం. సమర్థవంతమైన సాగునీటి వ్యవస్థను కూడా చేపట్టాం. తద్వారా 950 టీఎంసీ నీరు రిజర్వాయర్లలో నిల్వ ఉంది. ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించాం. క్రమంగా పెట్టుబడులు వస్తున్నాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## వారసత్వంగా అప్పులే కాదు... చెత్త కూడా ఇచ్చారు

"రూ.13లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్నాం. ఎస్ఐపీబీల ద్వారా రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఆమోదం తెలియ చేశాం. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తీసుకువచ్చాం. గత పాలకులు విద్యాశాఖలోనూ బిల్స్ పెండింగ్ పెట్టారు. పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లారు. చెత్తను తొలగించడానికే ఎక్కువ సమయం పడుతోంది. జనవరి 1 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకూ అవగాహన రావాల్సిన అవసరం ఉంది. జీవన ప్రమాణాలు పెరగాలంటే... జీఎస్డీపీ పెరగాలనే అంశం ప్రజలకు తెలియాల్సి ఉంది. విభజనవల్ల రాష్ట్రానికి వ్యవస్థీకృతమైన నష్టం జరిగింది. 2019-24లో జరిగిన పాలనవల్ల వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయి. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. గత పాలకుల విధ్వంస పాలనవల్ల గ్రోత్ రేట్ తగ్గి రూ.7 లక్షల కోట్ల జీఎస్డీపీ కోల్పోయాం. గ్రోత్ రేట్ లేకపోవటం వల్ల రూ.76,195 కోట్ల ఆదాయం కోల్పోయాం. గత ప్రభుత్వంలో ఎక్కువ వడ్డీలకు అప్పులు తేవటం వల్ల ప్రజాధనానికి నష్టం కలిగింది. రుణాల రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. రాష్ట్రానికి బ్రాండ్ తగ్గితే బ్యాంకులు ఎక్కువ వడ్డీలు చెల్లించాలని డిమాండ్ పెడతాయి. దీని ద్వారా రెవెన్యూ జీఎస్డీపీలో రాష్ట్రం చాలా నష్టపోయింది. ప్రజల జీవన ప్రమాణాలు ఎలా పెంచాలన్నదే ఎప్పుడూ నా ఆలోచన" అని సీఎం వివరించారు.

## అభివృద్ధికి బాటలు వేస్తున్నాం

"25 ఏళ్ల క్రితం రూపొందించిన పాలసీల కారణంగా తెలంగాణ ఇప్పుడు ఆదాయం సాధిస్తోంది. తెలుగు రాష్ట్రాలు ఎప్పుడూ అభివృద్ధి సాధించాలని ట్వీట్ చేశాను. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విద్యుత్ సహా వివిధ మౌలిక సదుపాయాలు కల్పించటం వల్ల పరిశ్రమల రంగంలో వృద్ధి నమోదైంది. రాష్ట్రంలో నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపు, ప్రాడెక్టు పర్ఫెక్షన్, డీప్ టెక్‌లాంటి 10 సూత్రాలను సమర్థంగా అమలు చేస్తున్నాం. వెంటిలేటర్‌లో ఉన్న రాష్ట్రానికి తిరిగి ఊపిరి పోయగలిగాం. 55 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ ఏడాది కొనుగోలు చేస్తున్నాం. ప్రజలు తినే ఆహారానికి అనుగుణంగా పంటలను పండించటం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుంది. దీనిపై రైతుల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. ఉద్యాన, ఆక్వా కల్చర్ రంగాలను కూడా మరింతగా ప్రోత్సహిస్తున్నాం. సమీకృత వ్యవసాయం ఇప్పుడు కీలకమైన అంశంగా మారింది. బిల్ గేట్స్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలో అగ్రిటెక్ అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో రైతు సేవా కేంద్రం వారీగా వ్యవసాయ యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నాం. ప్రకాశం సహా 9 రాయలసీమ జిల్లాల్లో ఉద్యాన క్లస్టర్‌గా తయారు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## వైసీపీ తలా తోక లేని పార్టీ

"తప్పులు చేస్తారు. తప్పులు చేసిన వారిని సమర్థిస్తారు. ఇలాంటివారు సమర్థిస్తున్న వ్యక్తులు ప్రతిపక్షంలో ఉన్నారు. పరకా మణిలో డబ్బులు కొట్టేసిన వ్యవహారాన్ని చిన్న నేరమని కామెంట్ చేయడాన్ని ఏమనాలి...? ఓ దేవాలయంలో ఈవో చోరీ చేస్తే తక్షణం సస్పెండ్ చేశాం, అరెస్ట్ చేయించాం. దేవాలయంలో దేవుడి దగ్గర సొమ్మును చోరీ చేస్తే దానిని సమర్థిస్తారా..? కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయంలోనే చోరీ జరిగితే అది చిన్నదని ఎలా సమర్థిస్తారు..?

గతంలో నాసిరకం ప్రసాదాన్ని భక్తులకు ఇస్తే దానినీ సమర్థించారు. కల్తీ నెయ్యి స్వామివారి ప్రసాదం తయారీకి సరఫరా చేసిన ఘటనను వెనకేసుకు వస్తారా..? ఇలాంటి వారితో రాజకీయం చేయడానికి నాకు సిగ్గు అనిపిస్తోంది. సింగయ్య అనే వ్యక్తిని కారు కింద తొక్కించేసి ఆయన భార్యతోనే మాపై ఆరోపణలు చేస్తూ మీడియా సమావేశం పెట్టించారు. హైదరాబాద్‌నుంచి మద్యం సేవిస్తూ వచ్చి ప్రమాదంలో ఓ పాస్టర్ మరణిస్తే.. ఆ ఘటనను కూడా హత్యకింద చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ప్రతీ అంశంలోనూ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తాం" అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

## 2025-26 రెండో త్రైమాసికంలో 11.28 శాతం జీఎస్డీపీ వృద్ధిరేటు

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో త్రైమాసికానికి సంబంధించిన రాష్ట్రస్థూల ఉత్పత్తి,

- (మిగతా వివరాలు 3లో)



*2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధి బలోపేతమైంది. జీఎస్‌డీపీ వృద్ధి 11.28 శాతానికి మెరుగుపడిందని ప్రకటించడం ఆనందంగా ఉంది. పరిశ్రమ రంగం వృద్ధి 12.20 శాతానికి పెరగడం, అన్ని రంగాలు సానుకూల, ఆశాజనకమైన వృద్ధిని చూపించడం మెరుగైన ప్రభుత్వ పాలనా విధానాలకు నిదర్శనం, ప్రోత్సాహకరం. ఇది మా స్పష్టమైన విధానాలు, క్రమశిక్షణ కలిగిన ఆర్థిక నిర్వహణ, అభివృద్ధిపట్ల సమష్టి నిబద్ధతకు నిలువెత్తు కొలమానమేనని చెప్పడానికి సంతోషిస్తున్నా.*

*- సీఎం చంద్రబాబు నాయుడు*

*85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చి వెళ్లారు. చెత్తను తొలగించడానికే ఎక్కువ సమయం పడుతోంది. జనవరి 1నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నాం.*


*భూమినే జలాశయంగా చేసుకుని భూగర్భ జలాలు పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.*

*గత పాలకుల అసమర్థ పాలనా విధానాల వల్ల ప్రజల తలసరి ఆదాయం వృద్ధిరేటు దిగజారి.. జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి.*



*విద్యుత్ ఛార్జీలు పెంచకుండా విద్యుత్ వ్యవస్థను సమర్థంగా నిలబెడతామని చెప్పాం.. నిలబెట్టి చూపించాం. గత పాలకులు పీక్ లోడ్ సమయంలో బహిరంగ మార్కెట్‌లో విద్యుత్‌ను యూనిట్‌కు రూ.15 చొప్పున కొనుగోలు చేసిన పరిస్థితి. పీపీఏల రద్దుతో విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి వచ్చింది. కక్షపూరిత రాజకీయాలతో గత పాలకులు ప్రజా ధనానికి నష్టం కలిగించారు. ఈ వ్యవస్థ లన్నీ గాడిలో పెట్టి ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ముందుకు వెళ్తున్నాం.*

*రూ.13 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్నాం. ఎస్ఐపీబీల ద్వారా రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఆమోదం తెలియచేశాం. విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు. ఈ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సంస్కరణలు తీసుకువచ్చాం. గత పాలకులు విద్యాశాఖలోనూ బిల్స్ పెండింగ్ పెట్టారు.*



*25 ఏళ్ల క్రితం రూపొందించిన పాలసీల కారణంగా తెలంగాణ ఇప్పుడు ఆదాయం సాధిస్తోంది. తెలుగు రాష్ట్రాలు ఎప్పుడూ అభివృద్ధి సాధించాలని ట్వీట్ చేశాను. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విద్యుత్ సహా వివిధ మౌలిక సదుపాయాలు కల్పించటం వల్ల పరిశ్రమల రంగంలో వృద్ధి నమోదైంది. రాష్ట్రంలో నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వ్యయం తగ్గింపు, ప్రాడెక్టు పర్ఫెక్షన్, డీప్ టెక్‌లాంటి 10 సూత్రాలను సమర్థంగా అమలు చేస్తున్నాం.*

*ఒక నిర్దుష్ట ప్రణాళికతో సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్‌గా అమలు చేశాం*

# సంక్రాంతి నుంచి సంపూర్ణంగా ఆన్ లైన్ సేవలు!

- ఈ దిశగా శాఖలు సమాయత్తం కావాలి
- ఆర్టీసీ సేవలు మరింత మెరుగుకు చర్యలు
- డ్రోన్ సేవలు మరింతగా విస్తృతంకావాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): సంక్రాంతినుంచి రాష్ట్రంలో పౌర సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ దిశగా శాఖలన్నీ సమాయత్తమై చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సోమవారం ఆర్టీజీఎస్‌ను సమీక్షించారు. సంక్రాంతి నుంచి ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందాలన్నారు.

ఆన్‌లైన్‌లో సేవలు అందించడం ద్వారా ప్రజలకు సేవలు పారదర్శకంగా అందడంతోపాటు వారిలో ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తస్థాయి పెరుగుతుందన్నారు. ఇప్పటికీ కొన్ని శాఖలు భౌతికంగానే సేవలందిస్తున్నాయని, అలాంటి శాఖలు వెంటనే తమ పంథా మార్చుకుని ప్రజలకు ఆన్‌లైన్‌లో సేవలందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

ప్రజలకు కావాల్సిన ప్రభుత్వ సేవలన్నీ, ప్రభుత్వ కార్యాలయాలకు తిరగనవసరం



లేకుండా 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందజేస్తున్నామని, దీనిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల అనంతరం డాక్యుమెంట్లు కొరియర్ ద్వారా నేరుగా సంబంధిత వ్యక్తుల ఇళ్లకే పంపే ఏర్పాట్లు చేయాలన్నారు. ఆర్టీసీ సేవలు మరింత మెరుగయ్యేలా చూడాలన్నారు. బస్టాండు ప్రాంగణం, పరిసరాలు, టాయ్‌లెట్ల వద్ద పరిశుభ్రత పాటించే విధంగా చర్యలుండాలని సీఎం పేర్కొన్నారు. డ్రోన్ సేవలు మరింత విస్తృత పరిచాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

భవిష్యత్తులో డ్రోన్ల ఉపయోగం గణనీయంగా పెరుగుతుందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గించేందుకు డ్రోన్లను ఎలా వాడుకోవచ్చోననే అంశంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం నిర్వహణ ద్వారా వ్యాధుల వ్యాప్తి లేకుండా చేయవచ్చని తెలిపారు. కొన్ని జిల్లాల్లో కొంతమంది అధికారులు మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని... అలాగే కొందరు అవలంభించే మంచి పద్ధతులను గుర్తించి మిగిలిన జిల్లాల్లోనూ అమలయ్యేలా చూడాలని సీఎం సూచించారు. సమీక్షలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దావోస్‌కు చంద్రబాబు

- జనవరి 19నుంచి 23 వరకూ ముఖ్యమంత్రి పర్యటన
- సీఎంవెంట మంత్రులు లోకేష్, భరత్, ముఖ్య కార్యదర్శులు

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. 2026 జనవరి 19 నుంచి 23 వరకు దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరవుతారు. సీఎం చంద్రబాబు బృందంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ సహా సీఎం కార్యదర్శి కార్తికేయ మిశ్రా, పరిశ్రమల కార్యదర్శి యువరాజ్, ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్, ఇండస్ట్రీస్ డైరెక్టర్ శుభం బన్సల్ ఉండనున్నారు. ఈమేరకు షెడ్యూల్‌కు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. దావోస్ పర్యటనకు సంబంధించిన ప్రకటన విడుదలైంది. దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన బృందం దిగ్గజ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధుల్ని కలవనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా.. పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. విస్తృతంగా పెట్టుబడులను ఆకర్షించే అంశంపై కూటమి ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టడం తెలిసిందే. ఇటీవలే విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన ఐటీ మంత్రి నారా లోకేష్.. దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా రెండు రోజుల క్రితమే అమెరికా, కెనడా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే.

## తెలంగాణ పురోగతికి రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఊతం

### ఆకాంక్షించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచీ రెండు రోజులపాటు నిర్వహిస్తున్న "తెలంగాణా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025"కు సీఎం చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. సదస్సు తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానంటూ ఎక్స్‌లో సీఎం చంద్రబాబు పోస్టు చేశారు.

# పరుగందుకున్న వృద్ధి!



(2వ పేజీ తరువాయి)

గ్రాస్ వాల్యూ అడిషన్ సహా వివిధ గణాంకాలను ముఖ్యమంత్రి విడుదల చేశారు. వాటి వివరాలు ఇలా...

- రెండో త్రైమాసికం ప్రస్తుత ధరల్లో రాష్ట్ర జీఎస్డీపీ మొత్తంగా 11.28 శాతం వృద్ధి నమోదు.
- రూ.4,00,377 కోట్ల విలువైన జీఎస్డీపీ నమోదు. ఇదే సమయానికి భారతదేశ జీడీపీ 8.7 శాతంగా ఉంది.
- గత ఏడాది 2వ త్రైమాసికంలో రాష్ట్ర జీఎస్డీపీ 10.17 శాతం. దీని విలువ రూ.3,59,778. అంటే ఈ త్రైమాసికంలో జీఎస్డీపీ గత ఏడాదితో పోల్చుకుంటే 1.11 శాతం పెరిగింది.
- 2వ క్వార్టర్‌కి రాష్ట్ర జీవీఏ 11.30 శాతం ఉండగా, జాతీయ జీవీఏ 8.7 శాతంగా నమోదైంది.
- రాష్ట్రంలో వ్యవసాయ-అనుబంధ రంగాల జీవీఏ 10.70 శాతం, పరిశ్రమల రంగం 12.20 శాతం, సేవల రంగం 11.30 శాతం వృద్ధి నమోదైంది.
- జాతీయస్థాయిలో జీవీఏ వృద్ధి చూస్తే వ్యవసాయ రంగం 1.8 శాతం, పరిశ్రమల రంగం 8.5 శాతం, సేవల రంగం 10.6 శాతంగా ఉంది.

## వ్యవసాయం-అనుబంధ రంగాలు:

- ఈ త్రైమాసికంలో వ్యవసాయం- అనుబంధ రంగాల్లో జీవీఏ విలువ రూ.1,25,571 కోట్లు, పరిశ్రమల రంగం విలువ రూ.86,456 కోట్లు, సేవల రంగం విలువ రూ.1,60,075 కోట్లు.
- పరిశ్రమల రంగంలో అనూహ్య ప్రగతి వచ్చింది. 2.78 శాతం నుంచి 12.20 శాతానికి వృద్ధి పెరిగి... జాతీయ సగటును దాటింది.
- వ్యవసాయ రంగంలో 11.43 శాతం, హార్టీకల్చర్ 4.35 శాతం, ఫిషింగ్, ఆక్వాకల్చర్ రంగాల్లో 26.27 శాతం, లైవ్ స్టాక్‌లో 4.18 శాతం వృద్ధి రేటు సాధించాం.
- వరి 3.64 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రాగా... గతంతో పోలిస్తే 23.95 శాతంమేర వృద్ధి వచ్చింది.
- అరటిలో అనూహ్యంగా 37.31 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. గతంతో పోలిస్తే ఇది 151.2 శాతం అధికం. మత్స్య దిగుబడి 17.30 శాతం, రొయ్యలు 27.09 శాతం మేర పెరిగింది.
- గుడ్లు 6.68 శాతం, మీట్ 7.95 శాతం పెరగ్గా... పాల దిగుబడి 3.62 శాతం తగ్గింది.

## పరిశ్రమల రంగం:

- పరిశ్రమల రంగానికి వచ్చే సరికి మొత్తంగా 12.20 శాతం వృద్ధి నమోదుకాగా... ఇందులో మైనింగ్- క్వారీయింగ్‌లో 18.43 శాతం పెరిగింది.
- తయారీ రంగంలో రూ.41,201 కోట్ల విలువైన జీవీఏ నమోదు కాగా 11.66 శాతం పెరుగుదల ఉంది. నిర్మాణం రంగంలో కూడా పురోగతి కనిపిస్తోంది. 11.81 శాతం పెరుగుదలతో జీవీఏ రూ.28.625 కోట్లకు చేరింది.
- విద్యుదుత్పత్తిలో 19.12 శాతం వృద్ధి నమోదైంది. ఉత్పత్తి 26,837 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. అలాగే విద్యుత్ వినియోగం కూడా 4.17 శాతం పెరిగింది.

## సేవల రంగం:

- ఆతిధ్య రంగంలో రూ.25,292 కోట్ల విలువైన జీవీఏతో 8.5 శాతం వృద్ధి నమోదైంది. ఈ రంగంలో ట్రేడ్, మాల్స్, రెస్టారెంట్లలో 6.95 కోట్ల ఫుట్ ఫాల్ కనిపిస్తోంది.
- రవాణా, గిడ్డంగులు తదితర విభాగాల్లో రూ.24,927 కోట్ల జీవీఏతో 5.99 శాతం వృద్ధి. 21.55 లక్షల వాణిజ్య వాహనాల రిజిస్ట్రేషన్లు జరిగాయి.
- జల రవాణా ద్వారా 52.5 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ జరిగింది. అలాగే ఈ త్రైమాసికంలోనే 14.98 లక్షలమంది విమానాల్లో ప్రయాణించారు.
- రియల్ ఎస్టేట్ రంగంలో రూ.32,951 కోట్లతో 14.31శాతం పెరుగుదల నమోదైంది.

## 2014-19, 2019-24 మధ్య వృద్ధిలో వ్యత్యాసం

- 2014-19 మధ్య జీఎస్డీపీ వృద్ధి 13.49 శాతంగా నమోదు కాగా... 2019-24 మధ్య జీఎస్డీపీ 10.32 శాతానికి పడిపోయింది.
- మళ్లీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఏడాది 2024-25లో రూ.15.93 లక్షల కోట్లతో 12.02 శాతానికి జీఎస్డీపీ పెరిగింది. అదే సమయానికి జాతీయ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా ఉంది.
- 2019-24 మధ్య వృద్ధి రేటు పడిపోవడంతో రూ.7 లక్షల కోట్ల జీఎస్డీపీ రాష్ట్రం నష్టపోయింది. 2014-19 వృద్ధి రేటు తర్వాత కాలంలోనూ కొనసాగివుంటే అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేది.
- తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించింది. 2014-2019 మధ్య 13.21 శాతం పెరగ్గా... 2019-24 మధ్య 9.8 శాతం మాత్రమే పెరిగింది.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో 11.89 శాతంమేర తలసరి ఆదాయంలో పెరుగుదల నమోదైంది.
- రాష్ట్రంలో తలసరి ఆదాయం 2018-19లో రూ.1,54,031 ఉండగా, 2023-24నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగింది. 2024-25కల్లా ఇది రూ.2,66,240కి తీసుకువచ్చాం. ఇదే సమయంలో జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324గా ఉంది.
- 2014-19 మధ్య నమోదైన 13.49 శాతం వృద్ధి రేటు కొనసాగితే... స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంనాటికి రూ.292 లక్షల కోట్ల జీఎస్డీపీ, రూ.49 లక్షల తలసరి ఆదాయం నమోదయ్యే అవకాశాలున్నాయి.
- అదే 15 శాతం వృద్ధి నమోదైతే 25 రెట్లకు జీఎస్డీపీ పెరిగి రూ.396 లక్షల కోట్ల విలువకు చేరుకుంటుంది. తలసరి ఆదాయం కూడా రూ.66 లక్షలు అవుతుందని అంచనా.



## 2025-26 తొలి అర్ధ సంవత్సరం ఫలితాలు:

- ప్రస్తుత ధరల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరం రాష్ట్ర జీఎస్డీపీ రూ.7,58,270 కోట్లు కాగా... జీవీఏ విలువ రూ.7,03,767 కోట్లుగా ఉంది.
- వ్యవసాయ రంగంలో 10.26 శాతం వృద్ధితో రూ.2,07,073 కోట్లుగా నమోదైన జీవీఏ.
- పరిశ్రమల రంగంలో 12.05 శాతం వృద్ధితో రూ.1,79,299 కోట్లుగా నమోదైన జీవీఏ.
- సేవల రంగంలో 11 శాతం వృద్ధితో రూ.3,17,396 కోట్లుగా నమోదు.
- గత ఏడాది ఇదే కాలానికి జీఎస్డీపీ 9.89 ఉండగా, అది ఇప్పుడు 10.91 శాతానికి పెరిగింది. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలలు జాతీయ జీడీపీ 8.8 శాతంగా ఉంది.
- ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం లక్ష్యంలో తొలి రెండు త్రైమాసికాలు కలిపి 41 శాతం జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకున్నాం.

## 2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యం:

- రానున్న రెండు త్రైమాసికాలు కలిపి జీవీఏ రూ.10,09,033 కోట్లు... జీఎస్డీపీ రూ.11,07,434 కోట్లు సాధనే లక్ష్యం.
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీవీఏ రూ.17,12,800 కోట్లు... జీఎస్డీపీ రూ.18,65,704 కోట్లు... మొత్తంగా 17.11 శాతం వృద్ధి సాధించాలనేది లక్ష్యం.
- ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల కాలంలో సాధించిన జీఎస్డీపీ 44.64 శాతం, రూ.7,58,270 కోట్లు.
- ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల కాలంలో సాధించిన జీవీఏ 41.09 శాతం, రూ.7,03,767 కోట్లు.
- వ్యవసాయ రంగంలో 16.47 శాతం వృద్ధితో రూ.6,02,728 కోట్ల జీవీఏ లక్ష్యం... సాధించింది 34.36 శాతం... విలువ రూ.2,07,073 కోట్లు.
- పరిశ్రమల రంగంలో 17.32 శాతం వృద్ధితో రూ.3,99,358 కోట్ల జీవీఏ లక్ష్యం... సాధించింది 44.90 శాతం... విలువ రూ.1,79,299 కోట్లు.
- సేవల రంగంలో 16.12 శాతం వృద్ధితో రూ.7,10,714 కోట్ల జీవీఏ లక్ష్యం. సాధించింది 44.66 శాతం... విలువ రూ.3,17,396 కోట్లు.

చైతన్యరథం

## కార్యకర్తల కష్టమే నా విజయ రహస్యం...

# చంద్రబాబుకి ఏకలవ్య శిష్యుడ్ని!





ఏలూరి సాంబశివరావు, పర్చూరు ఎమ్మెల్యే

(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

ప్రకాశం జిల్లా కోనంకిలో సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన ఏలూరి సాంబశివరావు చంద్రబాబునాయుడు విజన్‌కు ఆకర్షితులై రాజకీయాల్లోకి వచ్చారు. ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ హార్టికల్చర్ విద్యను అభ్యసించిన సాంబశివరావు 2014నుంచి వరుసగా 3సార్లు పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. అనునిత్యం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కేడర్ లీడర్ గా పేరొందారు. విజయవంతమైన వ్యాపారవేత్తగా, శాసనసభ్యుడిగా పేరొందిన ఏలూరి సాంబశివరావు అంతరంగం ఆయన మాటల్లోనే...

### చంద్రబాబు గారికి ఏకలవ్య శిష్యుడ్ని!

నేను ఎన్జీ రంగా విశ్వవిద్యాలయంలో చదువుకునేటప్పుడు సీఎం హోదాలో చంద్రబాబు గారు అక్కడికి వచ్చారు. అప్పట్లో నేను కొంత మంది విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నాను. చంద్రబాబు నాయుడు ప్రసంగం విన్నాక ఆయనతో కలిసి పని చేయాలనే కోరిక నాలో బలంగా నాటుకుంది. చంద్రబాబు గారిని రోల్ మోడల్‌గా తీసుకుని, ప్రతినిత్యం ప్రసారమాధ్యమాల ద్వారా ఆయన పనితీరును గమనిస్తూ ఏకలవ్య శిష్యుడిగా మారాను. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా నిరంతరం పార్టీ కేడర్‌కు అందుబాటులో ఉంటాను. కార్యకర్తల సమిష్టి కృషే నా విజయ రహస్యం. సంస్థాగతంగా బలంగా ఉన్న పర్చూరు నియోజకవర్గంలో సమర్థవంతంగా పనిచేసే వ్యక్తులను గుర్తించి బాధ్యతలు అప్పగిస్తాను. వారు నిత్యం ప్రజల్లో ఉంటూ క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకొని నా దృష్టికి తెస్తే, ఏస్థాయిలో పరిష్కరించ గలిగినవి అక్కడికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తాను.

### ప్రతిపక్షంలో ఎలాంటి పరిస్థితులుండేవి?

జగన్మోహన్ రెడ్డి ఏలుబడిలో గతంలో ఎన్నడూలేని విధంగా నియంత పాలనను చూశాం. తెలుగుదేశం కేడర్ కే కాకుండా ప్రజలకు కూడా నరకం చూపించారు. నాతోపాటు చాలామందిపై తప్పుడు కేసులు బనాయించారు. మానసికంగా కుంగదీసి తెలుగుదేశం కేడర్ గొంతునొక్కాలని చూశారు. అయితే చంద్రబాబు నాయుడు, లోకేష్ ఇచ్చిన భరోసాతో ధైర్యంగా ముందుకు వెళ్లాం. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అత్యధికంగా మా నియోజకవర్గంలో ఓట్లు ఏరివేత కుట్ర జరిగింది. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు తరువాత ఫాం 7 ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఓట్లు తొలగించేందుకు వ్యూహరచన చేశారు. పర్చూరు నియోజక వర్గంలో 24వేల ఓట్లు తీసే ప్రయత్నం చేస్తే, న్యాయ పోరాటం చేశాం. సుప్రీం కోర్టు వరకు వెళ్లి వారి కుట్రలను భగ్నం చేశాం. నియోజక వర్గ ప్రజల సహకారం, కార్యకర్తల కృషితో ఇవాళ రాష్ట్రంలో పర్చూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం.

### కార్యకర్తే అధినేత నినాదం అమలవుతోందా?

యువనేత లోకేష్ సారధ్యంలో నూరుశాతం అమలవుతోంది. కడప మహానాడు సందర్భంగా లోకేష్ తీసుకువచ్చిన ఈ నినాదం కార్యరూపం దాల్చింది. టెక్నాలజీ అనుసంధానం ద్వారా పనిచేసే కార్యకర్తలను గుర్తించి పదవులు ఇస్తున్నారు. కేడర్ కోసం అత్యుత్తమ ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చారు. ఎవరైనా కార్యకర్త దుర్మృష్టవశాత్తు చనిపోతే వారి కుటుంబం రోడ్డున పడకుండా అన్నివిధాలా అండగా నిలుస్తున్నారు. వారి కుటుంబానికి బిడ్డలను చదివించలేని పరిస్థితి ఉంటే ఎన్టీఆర్ ట్రస్ట్ విద్యాసంస్థల ద్వారా ఉచితంగా






విద్యనందిస్తున్నారు. అందువల్లే దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కోటిమందికి పైగా సభ్యత్వం టిడిపికి ఉంది. పార్టీ కార్యకలాపాలతో పాటుగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మేడమ్ భువనేశ్వరిగారి ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహించిన్న పార్టీ తెలుగుదేశం మాత్రమే. తలసేమియా వ్యాధి గ్రస్థులకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం. 80వేల యూనిట్లు వరకు ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ ద్వారా బ్లడ్ అందించాం.

### పర్చూరు అభివృద్ధికి ఏం చేస్తున్నారు?

పర్చూరు నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో నన్ను వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. ప్రజాప్రతినిధిగా వారికి సేవచేసి రుణం తీర్చుకోవడం నా బాధ్యత. నియోజక వర్గంలో ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న చాలా సమస్యలకు పరిష్కారం చూపాం. మా ప్రాంతంలో వ్యవసాయం ప్రధాన ఆదాయ వనరు. 20 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం, . రెండు నేషనల్ హైవేల కనెక్టివిటీ ఉంది. నియోజకవర్గంలో అన్ని లింకు రోడ్లు, ప్రధాన రహదార్లు బాగు చేశాం. కొత్త పీహెచ్ సీలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. యువత ఉపాధి కోసం చినగంజాం, మార్టూరు ప్రాంతం లో పెద్ద పరిశ్రమ తీసుకుని రావాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లా. ఇక్కడ వాతావరణానికి అనువైన పరిశ్రమలపై అధ్యయనం చేసి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అందుకోసం సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తున్నాం.

### పొగాకు రైతులకు న్యాయం చేశారా?

మా ప్రాంతంలో  రైతులు ఎక్కువగా పొగాకు పంట పండిస్తారు. ఇది ప్రభుత్వ నియంత్రణలో ఉండి లైసెన్స్ తీసుకొని వేసే పంట. నల్ల బర్లీ, తెల్ల బర్లీ ఇలా  20రకాల వరకు ఏసీయూ పొగాకు వివిధ ఉత్పత్తులకు ఉపయోగిస్తారు. ఇది పూర్తిగా ఎగుమతికి వెళ్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పంట పండించడం కష్ట సాధ్యంగా మారింది. ఈ పంటకు ఎక్కువ మంది కూలీలు అవసరం. కూటమి ప్రభుత్వం లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రూ.270కోట్లు కేటాయించాం. 20 మిలియన్ క్వింటాళ్లను పొగాకును పారదర్శకంగా కొనుగోలు చేశాం. నాగార్జున సాగర్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ కింద రైతులకు సాగు నీరు అందిస్తున్నాం. సాగునీటి సంఘాలను బలోపేతం చేసి, చివరి ఎకరా వరకు నీరు అందిస్తున్నాం. వ్యవసాయ పంటలకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నాం.

### ప్రవాసాంధ్రుల మద్ధతు ఎలా ఉంది?

మా నియోజక వర్గానికి చెందిన వేల మంది ప్రపంచంలోని అనేక దేశాలు, ఇతర రాష్ట్రాల్లో వివిధ ఉన్నతస్థాయి ఉద్యోగాలు, పారిశ్రామికవేత్తలుగా స్థిరపడ్డారు. కష్ట కాలంలో వారు మాకు ఎప్పుడూ తోడుగా ఉంటారు. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి వారి సహకారం మరువలేనిది. కోవిడ్ సమయంలో వారు చాలా సాయం చేశారు. వైసీపీ ఓట్లు తొలగింపు సమయంలో ఎన్నారైలు నాకు అడుగడుగునా సలహా ఇస్తూ ప్రత్యర్థుల కుట్రలను భగ్నం చేయడానికి  అన్నివిధాలా అండగా నిలిచారు. ఎమ్మెల్యేగానేగాక వ్యక్తిగతంగా  ఎప్పటికప్పుడు వారితో మాట్లాడుతుంటాను.  పర్చూరు నియోజక వర్గ అభివృద్ధికి వారి సహకారం, సూచనలు స్వీకరిస్తూ అమలు చేస్తుంటాను.

### కూటమి పాలనపై ప్రజల మనోగతమేమిటి?

రాష్ట్రంలో 18నెలల కూటమి పాలనలో ప్రజలు పూర్తిగా సంతృప్తిగా, ఆనందంగా జీవనం సాగిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేనివిద్ధంగా ప్రతినెలా ఒకటో తేదీన ఇంటికెళ్లి వృద్ధులకు రూ.4వేల పెన్షన్ అందిస్తున్నాం.దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలండర్లు, అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, ఆటోడ్రైవర్ల సేవలో వంటి పథకాలను విజయవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందించాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ నేతృత్వంలో 16,347 టీచర్ పోస్టులకు మెగా డిఎస్సీ ప్రకటించి, కేవలం 150రోజుల్లో భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. చంద్రబాబు గారి బ్రాండ్ ఇమేజ్, యువనేత లోకేష్ కృషితో కేవలం 18నెలల్లో 20లక్షల కోట్లకు పైగా పెట్టుబడుల రాష్ట్రానికి వచ్చాయి. దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల కంటే మిన్నగా పెట్టుబడిదారులు ఈరోజు ఎపి వైపు చూస్తున్నారు. కేంద్రం సహకారంతో రూ.65వేల కోట్లతో రాజధాని పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులున్నా అతితక్కువ సమయంలో ఇంత భారీఎత్తున అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడం సాధారణ విషయం కాదు. దీనివెనుక చంద్రబాబు, లోకేష్‌ల కఠోరశ్రమ దాగి ఉంది.



# పరకామణి కేసులో నిందితుడికి జగన్ అండ

- పశ్చాత్తాప పడుతుంటే.. చిన్న తప్పంటారా?
- డ్రగ్స్ కొండారెడ్డిని వెనకేసుకు రావడం బాధాకరం
- రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

మంగళగిరి (చైతన్యరథం): పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తి నేడు పశ్చాతాపం పడుతుంటే.. జగన్ చిన్న తప్పుని వాదిం చడం విడ్డూరంగా ఉందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విమర్శించారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తిని జగన్ వెనకేసుకొని రావడం బాధాకరమన్నారు. పరకామణి కేసులో ఎవరిని రక్షించడా నికి జగన్ ప్రయత్నిస్తున్నాడని ప్రశ్నించారు. పరకామణి చిన్న చోరీ అంటున్న జగన్.. ఆ కేసు గురించి అంతలా ఎందుకు స్పందిస్తున్నారో చెప్పాలన్నారు. గతంలో జగన్ చేసిన పాపాలు నేటికీ ఆ పార్టీని వెంటాడుతున్నాయని పేర్కొన్నారు.

ఆ పాపాలు నుంచి బయటపడడానికి జగన్ ఆపసోపాలు పాడుతున్నారని మండిపడ్డా రు. పరకామణి కేసులో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉంది.. తప్పు చేసిన ఎవర్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కేసులో పెద్ద కుట్ర దాగి ఉంది.. ఎవరిని కాపాడడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కేసులో ఫిర్యాదు దారుడు సీఐ సతీష్‌కుమార్ ఎలా చనిపోయారు అనే దానిపై విచారణ సాగుతుంది.. దీనిపై త్వరలో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు.



గంజాయి మాఫియాను వెనకేసుకురావడం బాధాకరం

"కూటమి ప్రభుత్వంలో యువత భవిత కోసం ఈగల్ అనే టాస్క్ ఫోర్స్ వ్యవస్థను తీసుకొచ్చాం. జగన్ హయాంలో పదేళ్ల చిన్న పిల్లోడు నుంచి ముసలి వారు వరకు డ్రగ్స్, గంజాయికి బానిసలయ్యారు. విశాఖపట్నానికి చెందిన గంజాయి సరఫరా దారుడు పులగాం కొండారెడ్డిని ఇవాళ జగన్ వెనకేసుకుని వస్తున్నాడు. కొండారెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులకు డ్రగ్స్, గంజా యి సరఫరా చేస్తుంటాడు. చిన్న పిల్లలకు డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లు కూడా జగన్ దృష్టిలో అమాయకులు. సొంత బాబాయిని చంపిన వ్యక్తులను జగన్ వెనుకేసుకొని వచ్చారు. గత వైసీపీ నాయకులు లిక్కర్, శాండ్, డ్రగ్స్, ల్యాండ్ మాఫియాకు పాల్పడ్డా రని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రౌడీ షీటర్లు, డ్రగ్స్ సరఫరా దారులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపుతోందన్నారు. లిక్కర్ స్కాంలో ముఖ్యపాత్ర జగన్‌రెడ్డిదని ఆరోపించారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి, చెవిరెడ్డి లాంటి చాలామంది అరెస్టయ్యారు. ఈ కేసులో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**సీబీఎన్ బ్రాండ్‌తో పరిశ్రమలు క్యూ కడుతున్నాయి**

జగన్ ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు పారిపోయాయి. రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్ పోయింది. బ్రాండ్ సీబీఎన్ నినాదంతో రాష్ట్రానికి ఇవాళ పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. 2047 విజన్ లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. భారతదేశంతో పాటు ప్రపంచం మొత్తం ఇవాళ మన రాష్ట్రం వైపు చూస్తోంది. మొన్న విశాఖ సీఐఐ సదస్సే ఇందుకు మచ్చుతునక. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు నారా లోకేష్ పనితీరుతో పెట్టుబడుల పరంపర కొన సాగుతుంది. కర్నూల్ సిటీ..డ్రోన్ సిటీగా అభివృద్ధి జరుగుతుంది. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అవుతుంది. కడప స్టీల్ ప్లాంట్ కలల ను సాకారం చేస్తున్నాం.. అతి త్వరలోనే నిర్మిస్తాం. కొప్పర్తి సెజ్ రూ.1000-1500 కోట్లతో ఆధునికీకరించాం. ఓర్వకల్లు సెజ్‌లో రిలయన్స్ వారు పెట్టుబడులు పెట్టారు. వైసీపీ రాష్ట్ర బ్రాండ్ ఇమే జ్ నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం సరి చేస్తోంది. జగన్ నిర్వాకంతో రాయలసీమలో చాలా మంది రైతులు నష్ట పోయారు. పోలవరం 70 శాతం పూర్తి చేశాం. అమరావతిలో ఇవాళ అభివృ ద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. అమరావతి బ్రాండ్ నిలబెట్టి ప్రపంచ స్థాయి నగరంగా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతుందని స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వితంతు పింఛన్ కోరుతూ షేక్ మల్లికా బేగం అనే మహిళ మంత్రి సుభాష్‌కు అర్జీ సమర్పించారు. మంత్రి తక్షణం స్పందిస్తూ ఆమెకు రూ.4 వేలు ఆర్థిక సహాయం అందించి, పింఛను మంజూరు అయ్యే వరకు తానే పింఛన్ ఇస్తానని భరోసా ఇచ్చారు. అలాగే కాజులూరుకు చెందిన కొప్పిరెడ్డి దుర్గాదేవి తన కుమారుడు కొప్పిరెడ్డి కుమార్ సూర్యగంగ ఆరోగ్య స్థితి బాలేదని అర్జీ ఇవ్వగా ఆ మహిళకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొసం ప్రతివారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతామన్నారు. ప్రజలు ఎక్కువగా పింఛన్లు, రేషన్ కార్డులు వంటి అంశాలపై వినతిపత్రాలు అందజేస్తున్నారన్నారు. అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా దర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను వర్గీకరించి, వాటిని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె గంగవరం మండలాల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల నారాయణమూర్తి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కూటమి పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలతోనే పార్టీ శక్తిమంతం

- నిత్యం ప్రజలతో మమేకం కావాలి
- చంద్రబాబు, లోకేష్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- శాసనమండలి విప్ వేపాడ చిరంజీవిరావు
- మండల స్థాయి క్యాడర్‌కు శిక్షణ తరగతులు





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే లక్ష్యంతో మండల స్థాయి క్యాడర్‌కు ఉద్దేశించిన ప్రత్యేక శిక్షణ తరగతులు సోమవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. శిక్షణను శాసన మండలి ప్రభుత్వ విప్, టీడీపీ మానవ వనరుల విభాగం చైర్మన్ వేపాడ చిరంజీవిరావు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చిరంజీవిరావు మాట్లాడుతూ పార్టీ మరింతగా బలోపేతం కావాలంటే నాయకుల నుంచి సామాన్య కార్యకర్త వరకు ప్రతిఒక్కరూ నిత్యం తమను తాము మెరుగు పరుచుకోవడం అత్యవసరమని చెప్పారు. ఈ శిక్షణ తరగతులు ఆ దిశగా విశేషంగా దోహదపడతాయని తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదాలతో ప్రస్థానం ప్రారం భించిన పార్టీలో కార్యకర్తగా ఉండడమే సమాజంలో గొప్ప గౌరవంగా అభివర్ణించారు. చంద్రబాబు పాలనా దక్షత, యువ నాయకులు నారా లోకేష్ పోరాట పటిమ నుంచి కార్యకర్తలు తప్పనిసరిగా స్ఫూర్తి పొందాలని సూచించారు. పార్టీ భావజాలం, సిద్ధాంతాల నుంచి నేటి సాంకేతిక అంశాల వరకు వివిధ ముఖ్యమైన విషయాలపై పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న పాఠాలను తమ గ్రామం, మండలం రోజువారీ క్షేత్ర స్థాయి పనుల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు. కార్యకర్తలు చురుగ్గా ఉంటూ, వ్యవస్థీకృతంగా పనిచేస్తూ నిత్యం ప్రజలతో మమేకమైనప్పుడే పార్టీ అత్యంత శక్తివంతంగా మారుతుందని స్పష్టం చేశారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మండల స్థాయి క్యాడర్ హాజరయ్యారు. వారితో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆర్థికవృద్ధిలో ఏపీ అద్భుత ప్రగతి

**- రాష్ట్ర బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2025-26 రెండవ త్రైమాసికంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తూ 11.28% రాష్ట్ర స్థూల వృద్ధి సాధించింది.. ఇది 2025-26 మొదటి త్రైమాసికంతో పోలిస్తే 0.78% అధికమని రాష్ట్ర బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్, టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. అదే విధంగా క్రితం సంవత్సరం, 2024-25 రెండవ త్రైమాసికంలో సాధించిన 10.17% తో పోలిస్తే దాదాపు 1.11% అధికం అన్నారు. క్రితం సంవత్సరం 2024-25 రెండవ త్రైమాసిక స్థూల విలువ జోడింపు రూ. 3,59,778 కోట్లతో పోలిస్తే ఈ సంవత్సర రెండవ త్రైమాసికంలో సాధించిన స్థూల విలువ జోడింపు 41 వేల కోట్లు అధికమని, అంటే రూ.400,377 కోట్ల మేర స్థూల విలువ జోడింపు సాధించామన్నారు. భారత దేశ జీడీపీ వృద్ధి రెండవ త్రైమాసికంలో 8.7% ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దాదాపు 2.5% అధికంగా 11.28% వృద్ధి సాధించిందన్నారు. దేశ సరాసరి వృద్ధి మీద 2.5% శాతం అధిక పెరుగుదల అంటే అత్యద్భుత ఆర్థిక ప్రదర్శనకు నిదర్శనమన్నారు. ఇదే సమయంలో దేశ ఆర్థికవృద్ధి గత సంవత్సర రెండవ త్రైమాసికంతో పోలిస్తే కేవలం 0.4% మాత్రమే వృద్ధి చెందడం గమనార్హం అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగాల జీవీఏ 10.70 శాతం, పరిశ్రమల రంగం12.20 శాతం, సేవల రంగం 11.0 శాతం వృద్ధి చెందాయి. పరిశ్రమలలో రూ.77,053 కోట్ల విలువ జోడింపుల నుండి ఈ రెండవ త్రైమాసికానికి రూ.86,456 కోట్లకు స్థూల విలువ జోడింపు (జీవీఏ) చేరుకోవడం పరిశ్రమల పరంగా వృద్ధిని సూచిస్తోంది. అదే విధంగా సర్వీస్ సెక్టార్‌కు సంబంధించి గత సంవత్సర రెండవ త్రైమాసికంలో రూ.1,43,827 కోట్ల స్థూల విలువ జోడింపు నుంచి ఈ ఏడాది రెండవ త్రైమాసికంలో రూ.1,60,075 కోట్లకు చేరుకోవడం రాష్ట్రంలో ఈ రంగం సాధిస్తున్న అభివృద్ధికి తిరుగులేని నిదర్శనం. 2014-19 మధ్య 13.5 శాతంగా వృద్ధిరేటు ఉండేది. అయతే 2019-24 మధ్య కాలంలో వైసీపీ హయాంలో అది 10.32 శాతానికి పడిపోయింది. గత 18 నెలల పాలనలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేసిన కృషి, చూపిన చిత్తశుద్ధి, పరిశ్రమలను రప్పించడంలో చూపిన చొరవ, ఆర్థిక నిర్వహణలో క్రమ శిక్షణ, తదితర అంశాలు ఈ అద్భుత ఆర్థిక ప్రదర్శనకు కారణమని విజయ్ కుమార్ స్పష్టం చేశారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి పాలనలో తిరుమలలో మాఫియా రాజ్యం

**- గజదొంగ.. మరో దొంగను వెనకేసుకొస్తున్నారు**
**- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు**

పాలకొల్లు (చైతన్యరథం): పవిత్ర తిరుమలలో మాఫియా రాజ్యా న్ని నడిపిన వ్యక్తి జగన్ అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మీడియాతో మాట్లా డుతూ పరకామణిలో చోరీని చిన్న దొంగతనమని జగన్ మాట్లా డటం భక్తుల నమ్మకాన్ని అవమానించడమేన న్నారు. పరకామణిలో 75 వేలు చిన్నపాటి చోరీకే శిక్ష వేస్తారా అని జగన్ ప్రశ్నిస్తున్నాడని ..దేవుడు హుండీ సొమ్ము చిన్నదవుతుందా అని మంత్రి ప్రశ్నించా రు. పరకామణిలో చిన్న చోరీ అనడం గజదొంగ, ఇంకో దొంగను సపోర్టు చేసినట్టుగా ఉందన్నారు. దేవుడు హుండీ దొంగతనాన్ని కూడా జగన్ సమర్ధించడం సిగ్గుచేటన్నారు. 16 చార్జిషీట్‌లలో ఏ1 గా ఉన్న వ్యక్తి రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు.. 75 వేలు చోరీ చిన్నదిగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు.. జగన్‌కు



ప్రజల న్నా, దేవుడన్నా భయం లేదన్నారు. దొంగ చేతికి అధికారం ఇస్తే ఏమవుతుందో జగన్ పాలనే నిదర్శనమన్నారు. జగన్‌కు ప్రజల మీద కన్నా, నేరగాళ్లు, దోపిడీదారులు, బెట్టింగ్ మాఫియా, లిక్కర్ మాఫియా మీదే ప్రేమ ఎక్కువ. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా, ప్రజలు తీర్పిచ్చినా జగన్ వైఖరిలో మార్పు కనిపించడం లేదన్నా రు. వైసీపీ బతుకంతా అబద్ధాలు, అసత్యాలే. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని ఇరవై ముప్పై ఏళ్లు వెనక్కి తీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేశాడని మండిపడ్డారు.

### పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

పాలకొల్లులో రూ.14 కోట్లతో దమయ్యపర్తి మురుగు డ్రైన్ పనులు పరుగులు పెడుతున్నాయని, గత వైసీపీ ప్రభుత్వంలో అర్ధ రూపాయి పని జరగలేదని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వానికి పనిచేయలేని ప్రభుత్వానికి తేడా ఇదే.. పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఆయన కూటమి నాయకులతో కలిసి డ్రైన్ పనులను పరిశీలిం చారు. అదే డ్రైన్‌పై జీ ప్లస్ వన్ కాలనీ ప్రాంతంలో రూ.25 లక్షల తో నిర్మించనున్న వంతెనకు, మరో రూ.25 లక్షలతో వేరొక ప్రాం తంలో నిర్మిస్తున్న వంతెనకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా జీ ప్లస్ వన్ కాలనీవాసులు కొన్ని సమస్యలను తెలిపారు. మంత్రి రామానాయుడు స్పందిస్తూ రామయ్య హాలు ప్రాంత జీ ప్లస్ వన్ కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతా క్రమంలో అవసరమైన పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాం తాన్ని గత టీడీపీ ప్రభుత్వంలో పాలకొల్లు మున్సిపాలిటీలో విలీనం చేయడంతో పాటు రహదారులు, డ్రైన్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటివి కల్పించామన్నారు. అప్పట్లో మంజూరైన నిధుల తో జరుగుతున్న దమయపర్తి డ్రైన్ పనులు ముందుకు వెళ్లకుండా వైసీపీ నాయకులు అడ్డుపడి రాద్ధాంతం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం లోనే 14 కోట్లు నిధులు తీసుకువచ్చి పనులను పరుగులు పెట్టిస్తు న్నామని తెలిపారు. మంత్రితో కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉనమట్ల కబర్ధి, బత్తుల మేరీ నిర్మల కుమారి, బుగ్గే ఆనంద్, కర్నేన గౌరు నాయుడు, రోజా రమణి, మామిడిశెట్టి పెద్దిరాజు, ముప్పిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలతో భూమి కబ్జాకు యత్నం

**- భూమి కొట్టేసి బంధువుల పేర్లతో నమోదు**
**- ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదులు**
**- అర్జీలు స్వీకరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఏపీ మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి అర్జీలు స్వీకరిం చారు. అల్లూరి జిల్లా అడ్డగీతల మండలం వేలమామడి గ్రామానికి చెందిన నాగమణి సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో సర్వే నెం.73/4లో య.1.20 సెంట్లు, సర్వే నెం.18/2లో య.1.42 సెంట్ల భూమి ఉంది. ఈ భూములు తాను పూర్వార్జితంగా సాగు చేస్తున్న ప్పటికీ సర్వే చేయకుండా స్థానిక వైసీపీ నాయకులు ఇతరులకు ఇచ్చారు. వారిపై చర్యలు తీసుకుని తన భూములను తిరిగి గుర్తిం చేలా రీసర్వే చేయించి తగిన పట్టాదారు పాసు పుస్తకాలు మంజూ రు చేయాలని అభ్యర్థించారు.

### భూమి ఆక్రమించారు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం కుమ్మర కండ్రిగ గ్రామానికి చెందిన శ్రీనివాసులు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.88-1 విస్తీర్ణం 0.68 భూమిని రిజిస్టర్ డాక్యుమెంట్ నెం. 305/2022 ద్వారా చట్టబద్ధంగా కొనుగోలు చేశాను. ఈ భూమికి సంబంధించి ఏర్పేడు మండల తహసీల్దారు వారు ఖాతా నెం.608లో 1బీ, అడంగులు తమ పేరుతో నమోదు చేశారు. అయితే తమ



గ్రామానికి చెందిన చిల్లా బలరామయ్య, శివశంకర్ అనే వ్యక్తులు ఈ భూమి తమదని తప్పుడు పత్రాలు తయారుచేసి ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారు. పంటపని అడ్డుకోవడమే కాకుండా నకిలీ రైతు పాసుపుస్తకాలు తయారు చేసి వేధింపులకు గురి చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన నాగేశ్వర రావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో జానయ్య అనే వ్యక్తి దగ్గర సర్వే నెం.389లో 1.05 సెంట్లు స్థలం కొనుగోలు చేశాను. ఆ స్థలాన్ని శ్రీను అనే వ్యక్తి ఆక్రమిం చుకున్నాడు. తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారు

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం చుంచువారు గ్రామా నికి చెందిన శేఖర్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.541/3 య.4.50 సెంట్ల భూమి ఉంది. తమ స్థలాన్ని నాయుడుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమం గా ఆన్‌లైన్ చేయించుకున్నాడు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూ వివాదంపై ఫిర్యాదు

సత్యసాయి జిల్లా హిందూపురం మండలం మోతుకుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.6బీ. 1ఏ1లో 18.40పైకి య.6.40 వీలునామా ద్వారా తమకు వారసత్వంగా భూమి వచ్చింది. దానిని గత ప్రభుత్వంలో 2023లో సరిహద్దులు తప్పించి తమ ప్రత్యర్థులైన ఇలాయాజ్, బాషా, గోపాలప్ప, కోటి, ఆంజనేయులు, హజమత్‌ఖాన్, రమా కాంత్‌రెడ్డి అనే వారు భూ వివాదాలు సృష్టించి తమను ఇబ్బందు లకు గురి చేస్తున్నారు. ఈ విషయం రెవెన్యూ కోర్టులో ఉన్నప్ప టికీ ప్రతివాదులు తమపై దౌర్జన్యం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# సమష్టిగా సమన్వయంతో పని చేస్తే ఉత్తమ ఫలితాలు

- **మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి దిశానిర్దేశం**
- **ఆస్పిరేషనల్ బ్లాక్స్ కార్యక్రమం అమలులో యర్రగొండపాలెం మండలానికి జాతీయ అవార్డు**
- **ఒంగోలు రిమ్స్‌లో సంపూర్ణత అభియాన్ సన్మాన సమరో కార్యక్రమం**
- **మంత్రి డా.స్వామి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, వై.పాలెం టీడీపీ ఇంఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు**

ఒంగోలు (చైతన్యరథం): సమష్టిగా సమన్వయంతో పని చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. బంగారు పథకాన్ని సాధించడం ద్వారా యర్రగొండపాలెం యాస్పిరేషనల్ బ్లాక్ సాధించిన విజయమే దీనికి నిదర్శనమని అన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ప్రభుత్వ సిబ్బందికి అభినందన కార్యక్రమాన్ని జిల్లా ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి డా.స్వామి పాల్గొన్నారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ.... యర్రగొండపాలెం మండల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు జిల్లా మొత్తానికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. వీరి అనుభవాలతో జిల్లా మొత్తాన్నీ ఇదేవిధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



ఈ దిశగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా పర్యవేక్షించిన జిల్లాస్థాయి అధికారులను మంత్రి సత్కరించారు. ముందుగా ఆయా శాఖల వారీగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి, 'సంపూర్ణత అభియాన్' కార్యక్రమాన్ని తెలియజేసేలా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింటు వద్ద మంత్రి ఫొటోలు దిగారు.

### యాస్పిరేషనల్ బ్లాక్ అంటే...

దేశంలో వెనుకబడిన మండలాలను (బ్లాక్స్), జిల్లాలను గుర్తించి వాటిని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు యాస్పిరేషనల్ బ్లాక్స్, యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. వివిధ శాఖలు సమన్వయంతో పని చేసి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసేలా కొన్ని ప్రత్యేక ఇండికేటర్స్‌ను నిర్దేశించింది. వీటి ఆధారంగా సాధించిన పురోగతిని పరిశీలించి వాటికి ర్యాంకులను కేటాయిస్తున్నది.

### రాష్ట్రంలోనే ఫస్ట్

ఈ విధంగా రాష్ట్రంలో 15 మండలాలను (బ్లాక్స్) కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. వాటిలో ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం మండలం కూడా ఒకటి. ఈ మండలంలో 2023 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ (ఏ.బీ.పీ) ప్రారంభమైంది. ఈ బ్లాక్‌లోని ప్రజల ఆరోగ్య స్థితిగతులు, ముఖ్యంగా చిన్నారులు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, భూసార పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయడం, స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు లభిస్తున్న రివాల్వింగ్ ఫండ్ వంటి ఇండికేటర్స్‌ను ప్రామాణికంగా నిర్ధారించింది. ఈ విభాగాలలో అద్భుతమైన పురోగతి సాధించడం ద్వారా రాష్ట్రంలోనూ, కేంద్రస్థాయిలోనూ ఎర్రగొండపాలెం బ్లాక్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం బంగారు పథకాన్ని అందించింది.

ఈ కార్యక్రమంలో సీపీఓ సుధాకర్ రెడ్డి, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ, ఎర్రగొండపాలెం ఎంపీడీవో (యాస్పిరేషనల్ బ్లాక్ నోడల్ ఆఫీసర్) శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. మండల స్థాయి సిబ్బంది అందరూ అతిథులు, ఉన్నతాధికారులతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# ఇండిగో వ్యవహారంలో..

# సమయస్ఫూర్తితో నిర్ణయాలు

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడికి ప్రధాని అభినందనలు
- ప్రయాణికులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నారని ప్రశంస
- విమర్శలను పట్టించుకోకుండా ముందుకెళ్లాలని సూచన



న్యూఢిల్లీ (చైతన్యరథం): ఇండిగో విమానాల వ్యవహారంలో ప్రయాణికులకు మేలు జరిగేలా చర్యలు తీసుకున్నారని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. శాఖాపరంగా సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. విమర్శలు పట్టించుకోకుండా ముందుకెళ్లాలని సూచించారు. ఇండిగో వ్యవహారంపై మంత్రి రామ్మోహన్ నాయుడు సోమవారం రాజ్యసభలో వివరణ ఇచ్చారు. అనంతరం రామ్మోహన్ నాయుడితో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. రాజ్యసభలో రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంపై ప్రధాని మోదీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వైపు నుంచి ఎలాంటి లోటు పాట్లు లేకుండా.. సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి రామ్మోహన్ నాయుడితో ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది పూర్తిగా ఇండిగో యాజమాన్య వైఫల్యమని.. కానీ కొంత మంది తెలిసీ తెలియక చేస్తున్న విమర్శలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

మరోవైపు ఇండిగో వ్యవహారంపై మంత్రి రామ్మోహన్నాయుడు.. ఎప్పటికప్పుడు ప్రధాని కార్యాలయానికి సమాచారం పంపినట్లు తెలిసింది. నవంబర్ 1వ తేదీ నుంచి ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను అమలు చేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు, డీజీసీఏకు ఇండిగో సమాచారం ఇచ్చినట్లు పౌర విమానయాన శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి.

డిసెంబర్ 1వ తేదీ వరకు ఇండిగో కార్యకలాపాలు అన్నీ సజావుగానే సాగాయని సంబంధిత వర్గాలు వివరించాయి. కానీ డిసెంబర్ 3వ తేదీ నుంచి ఒకేసారి సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. దాంతో అంతా ఆశ్చర్యానికి గురైనట్లు వెల్లడించాయి. డిసెంబర్ 2వ తేదీ అర్ధరాత్రి వరకు సాధారణంగానే ఉన్న వ్యవస్థ... ఒక్కసారిగా కుప్పకూలడానికి గల కారణాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వివరించాయి. ఇండిగో సంస్థలోనే అత్యధికంగా 2,260 మంది పైలెట్లు ఉన్నారని చెప్పాయి. దేశంలో పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడానికి ఇండిగో ఎయిర్‌బస్ నుంచి 100 విమానాలు కొనుగోలుకు ఇండిగో ఆర్డర్ ఇచ్చిందని అధికార వర్గాలు వివరించాయి. ఎయిర్ ఇండియా 500, ఆకాశ 100, స్పైస్ జెట్ 50 విమానాలు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చాయని తెలిపాయి. విమానాల ఆలస్యం, రద్దు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు రిఫండ్ చేసే విషయంలో ఎలాంటి మినహాయింపులు లేవని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు స్పష్టం చేశాయి. ప్రయాణికులు చెల్లించిన మొత్తం నగదు వెనక్కి ఇవ్వాల్సిందేనని ఇండిగో సంస్థకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నాయి. షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు ఇండిగో సీఈఓ గడువు కోరారని తెలిపాయి. వారి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు మొదలవుతాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## రాజధానిలో డబ్ల్యూబీ, ఏడీబీ బృందం పర్యటన

- క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన
- సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులతో చర్చలు



అమరావతి(చైతన్యరథం): ప్రజారాజధాని అమరావతిలో జరుగుతున్న పనులను డబ్ల్యూబీ (వరల్డ్ బ్యాంక్), ఏడీబీ (ఆసియా అభివృద్ధి బ్యాంక్) బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ జాయింట్ టెక్నికల్ మిషన్‌లో భాగంగా నాల్గవ రోజు సోమవారం డబ్ల్యూబీ, ఏడీబీ బృందం అమరావతిలో పర్యటించింది. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఏఐయూడీపీ) అమలులో భాగంగా రాజధాని నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ట్రాఫిక్ ఫ్లో నిర్వహణ, రహదారులు, బీఆర్‌టీ ప్రణాళిక, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అమలు కావాల్సిన కార్యకలాపాలపై ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో చర్చలు జరిగాయి.

ఏఐయూడీపీ ప్రాజెక్టు అమలులో భాగంగా డబ్ల్యూబీ, ఏడీబీ బృందంతో ఏపీ సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు ట్రాఫిక్ ఫ్లో నిర్వహణ, రహదారులు, బీఆర్‌టీ ప్రణాళికపై చర్చలు జరిపారు. ఈ భేటీలో అధికారులతో పాటు పీజీఎంసీ (ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ), పీఎంసీ (ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ), కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్టేక్‌హోల్డర్ కన్సల్టేషన్‌లో భాగంగా సీఆర్డీఏ అధికారులు, విలేజ్ ఫెసిలిటేటర్స్, ఎన్జీవో సంస్థలతో డబ్ల్యూబీ, ఏడీబీ బృందం సమావేశమైంది. రాజధాని ప్రాంతంలో గ్రామస్తులు, రైతులు, రైతు కూలీలకు అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, స్థానికుల నుంచి నమోదవుతున్న అర్జీలు..అర్జీల పరిష్కారం కోసం అమలవుతున్న కార్యకలాపాల గురించి డబ్ల్యూబీ, ఏడీబీ బృందం ఈ సమావేశంలో చర్చించింది. అమరావతిలో క్షేత్రస్థాయిలో పర్యటించిన డబ్ల్యూబీ, ఏడీబీ బృందం రాయపూడిలో స్థానికులతో సమావేశమై భూసమీకరణ పథకం, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు పలు అంశాల గురించి వివరాలు తెలుసుకుంది. అలాగే ఎన్‌సీసీ, ఆర్వీఆర్ కాంట్రాక్ట్ సంస్థల లేబర్ క్యాంపులను సందర్శించింది. అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న సైట్‌లలో కార్మికుల కోసం అమలవుతున్న ఆరోగ్య, భద్రతా నియమాల గురించి కార్మికులతో బృందంలోని సభ్యులు మాట్లాడారు. సీఆర్డీఏ అధికారులు, కార్మికులతో కలిసి క్యాంపు సైట్‌లలో డబ్ల్యూబీ, ఏడీబీ బృందం మొక్కలు నాటింది. అలాగే రాజధాని ప్రాంతంలో అమలవుతున్న సామాజిక, పర్యావరణ ప్రణాళికలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

## 2వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు

- 11న మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ చేతులమీదుగా పంపిణీ
- మంత్రి సత్యకుమార్ నేతృత్వంలోని సంస్కృతి సేవా సంస్థ వితరణ
- సైకిళ్లకు రూ.98 లక్షలు వ్యయం
- నిరుద్యోగ యువతీ యువకులకు సివిల్స్, బ్యాంకింగ్ రంగాలలో ఉచిత శిక్షణ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజాప్రతినిధిగా ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తూనే.. తాను స్వయంగా 15 ఏళ్ల నుంచి నడిపే సంస్కృతి సేవా సమితి తరపున విద్యార్థులు, నిరుద్యోగుల అభ్యున్నతికి కూడా బాటలు వేస్తున్నారు. ఈ క్రమంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే సుమారు 2వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందచేయబోతున్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చేతులమీదుగా ధర్మవరం పట్టణంలో విద్యార్థులకు ఈ నెల 11వ తేదీన ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ అగ్రనేతలు పాల్గొనబోతున్నారు. ఈ సైకిళ్ల కొనుగోలుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని సంస్కృతి సేవా సమితి సుమారు రూ.98 లక్షల వరకు వ్యయం చేసింది. ఇదే నియోజకవర్గంలో 41 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాసేందుకు 2,087 మందికి అవసరమైన ఫీజు కింద రూ.2,60,875ను జిల్లా విద్యా శాఖ ద్వారా సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంత్రి గత వారం చెల్లించారు. అలాగే ధర్మవరంలోని 6 ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను రూ.35 లక్షలతో నిర్మించారు.

### సేవా కార్యక్రమాల పరంపర

సత్యకుమార్ తన కుమార్తె సంస్కృతి పేరుతో ఏర్పాటుచేసిన సేవా సమితి ద్వారా గత 15 ఏళ్ల నుంచి రకరకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి సేవా కార్యక్రమాలను ధర్మవరం నియోజకవర్గానికి కూడా విస్తరింప చేశారు. గడిచిన 18 నెలల్లో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తున్నారు. స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాలు మెరుగుపరిచారు.

### సివిల్స్, గ్రూపు-1, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

సేవా సమితి ద్వారా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెంది డిగ్రీ పూర్తి చేసిన వారిలో ఉత్తమ ప్రతిభ కలిగిన సుమారు 25 మందిని ధర్మవరంలోనే సివిల్స్ పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. రెండేళ్ల కాల పరిమితితో ఓ కోచింగ్ సంస్థ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాలు గత ఏడాది సెప్టెంబరు నుంచి ప్రారంభమయ్యాయి. ఉచిత శిక్షణ, అన్ని ఖర్చుల కింద కలిపి రెండేళ్లకు కలిపి సుమారు కోటి రూపాయల వరకు వ్యయమవుతుంది.

### 4,406 మందికి ఉద్యోగాల కల్పన

ధర్మవరం నియోజకవర్గంలో కొద్దికాలం కిందట సంస్కృతి సేవా సమితి ద్వారా నిర్వహించిన 'మెగా జాబ్ మేళా' కార్యక్రమంలో 2,400 మంది ఉద్యోగాలు పొందారు. అలాగే రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో కలిసి ప్రతినెలా నిర్వహించిన మెగా జాబ్ మేళాల ద్వారా మరో 2,066 మందికి ఉద్యోగాలు లభించాయి. మరోవైపు ఎంపికచేసిన యువతీయువకులకు నంద్యాల కేంద్రంగా బ్యాంకింగ్ ఉద్యోగాల సాధన కోసం శిక్షణ ఇప్పిస్తున్నారు.

### మంచినీటి సౌకర్యం

సంస్కృతి సేవా సమితి ద్వారా పాఠశాలలు, హాస్టళ్లలో 50 ఎల్పీహెచ్ ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేశారు. ధర్మవరంలోని పోతుకుంట బీసీ కాలనీలో 2500 ఎల్పీహెచ్ సామర్థ్యంతో, కేతిరెడ్డి కాలనీలో 1000 ఎల్పీహెచ్ సామర్థ్యంతో ఆర్ ఓ ప్లాంట్లను రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటుచేశారు. అలాగే ధర్మవరంలోనే మంచినీరు కోసం 5 వాటర్ ఏటీఎంలను రూ.15 లక్షలతో సమకూర్చారు.

### ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు కృషి

ఈ క్రమంలోనే మంత్రి సత్యకుమార్ యాదవ్ మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల, ఆయుర్వేద వైద్య కళాశాలల ఏర్పాటు, మరిన్ని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, ఇతర విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, తగిన సిబ్బంది ఉండేలా మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు

# గడగడలాడిస్తున్న స్క్రబ్ టైఫస్... రోజు రోజుకు పెరుగుతున్న కేసులు

◆ కీటకాలు బారీ నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న వైద్యాధికారులు



అమరావతి (చైతన్యరథం): మొదట విజయనగరంపై విరుచుకుపడ్డ స్క్రబ్ టైఫస్ ఇప్పుడు ఏపీ మొత్తాన్ని గడగడలాడిస్తోంది...! కేసుల మీద కేసులు పెరుగుతుండటమే కాదు... మరణాలూ ఆందోళన కలిగిస్తున్నాయి. మరీ స్రబ్ టైఫస్ కట్టడికి అధికారులు ఏం చేస్తున్నారు...? అటు అధికారులకు ఇటు ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సూచనలేంటి...? మూడేళ్ల కిందట ఢిల్లీ, తమిళనాడును షేక్ చేసిన స్క్రబ్ టైఫస్ ఇప్పుడు ఏపీని వణికిస్తోంది. ఇప్పటికే.. చిత్తూరు, కాకినాడ, విశాఖ, విజయనగరం జిల్లాల్లో కేసులు బయటపడ్డాయి. విశాఖలో రెండు నెలల్లో 43 పాజిటివ్ కేసులు రికార్డ్ అయ్యాయి. దీనికి సంబంధించి విశాఖ కేజీహెచ్ వైరాలజీ ల్యాబ్‌లో ప్రైమరీ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలో%ా% కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలో కొత్త కేసులు నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాదు... మరణాలు సంభవిస్తుండటం తెగ టెన్షన్ పెడుతోంది. మొన్ననే పల్నాడు జిల్లాలో స్క్రబ్ టైఫస్‌తో ఇంటర్ విద్యార్థిని జ్యోతి మరణించగా... లేటెస్ట్‌గా మరొకరు మృతిచెందారు. గుంటూరు జీజీహెచ్‌లో స్క్రబ్ టైఫస్ చికిత్స పొందుతూ ధనమ్మ అనే వృద్ధురాలు మరణించింది. తీవ్ర జ్వరం, విరేచనాలతో గత నెల 18న ఆస్పత్రిలో చేరిన ధనమ్మకు అప్పట్నుంచి చికిత్స అందిస్తూనే ఉన్నారు. ఆమె ప్రాణాలు నిలబెట్టేందుకు డాక్టర్లు ఎంతో ప్రయత్నించారు. చివరకు ఆ ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. విజయనగరంలోనూ మూడు రోజుల క్రితం మరో మహిళ ప్రాణాలు కోల్పోయింది.

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలంలో రెండు స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. అనారోగ్యంతో ఇందిరా కాలనీకి చెందిన అమరేశ్వరి ఆస్పత్రిలో చేరింది. ఇటు పామర్రులోని కోరముక్కువారిపాలెంకు చెందిన మానస అనే మరో మహిళ కూడా జ్వరంతో బాధ పడుతోంది. గుడ్లవల్లేరులో రక్త పరీక్షలు చేయగా స్క్రబ్ టైఫస్ అని నిర్ధారించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అలాగే ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌లో పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్ అని తేలింది. దీంతో జిల్లాలో మొత్తం బాధితుల సంఖ్య నాలుగు అయ్యింది. ఫలితంగా డాక్టర్లు అప్రమత్తం అయ్యారు. జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

**స్క్రబ్ టైఫస్ లక్షణాలు ఎలా ఉంటాయంటే..**

ఇప్పటికే దోమలు తెగ కుట్టేస్తున్నాయ్. సందట్లో సడేమియాల్లా ఇలాంటి స్క్రబ్ వైరస్‌లు వచ్చేస్తున్నాయ్. మరో రెండు మూడు నెలలు జాగ్రత్తగా ఉండాల్సిందే. నల్లిని పోలిన కీటకం కుట్టడంతో స్కబ్ టైఫస్ వ్యాధి సోకుతందని డాక్టర్లు పేర్కొంటున్నారు. కుట్టిన చోట దద్దుర్లు, నల్లటి మచ్చలు ఏర్పడం, జ్వరం, వాంతులు, తల, ఒంటి నొప్పులు, పొడి దగ్గు లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించడం మంచిది. మరీ ముఖ్యంగా గ్రామీణప్రాంతాల ప్రజలు ఈ కీటకాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కీటకం చిన్నదే కావచ్చు.. కానీ దాని ప్రభావం ఒక్కోసారి ప్రాణాలమీదికి తెస్తుంది. అలాగని జ్వరం రాగానే అదేనేమో అని భయపడాల్సిన పన్లేదు. అదే సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగానూ ఉండొద్దు.

# స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన అవసరం లేదు : హెల్త్ కమిషనర్



అమరావతి (చైతన్యరథం): స్క్రబ్ టైఫస్ వల్ల వెంటనే ఎవరు మరణించరని.. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్ స్పష్టం చేశారు. ఈ స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది 1,566 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు వచ్చాయని చెప్పారు. గతేడాది 1,613 కేసులు వచ్చాయని వివరించారు. ఈ స్క్రబ్ టైఫస్ ఈ ఏడాది వచ్చినట్లుగా భావించవద్దని ప్రజలకు ఆయన సూచించారు. సోమవారం రాజధాని అమరావతిలో కమిషనర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ.. ఈ వ్యాధి ఎవరికి తెలియనిది కాదన్నారు. మలేరియా, డెంగీలాగా స్క్రబ్ టైఫస్ వస్తుందన్నారు. ప్రతీ ఏడాది 1,300 స్క్రబ్ టైఫస్ కేసులు వస్తున్నాయంటూ ఆయన గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు. ఇప్పటి వరకూ ఈ స్క్రబ్ టైఫస్ వల్ల 9 మంది మరణించినట్లు గుర్తించామని చెప్పారు. దీనిపై ఎక్స్‌పర్ట్ జార్జితో సైతం ఇప్పటికే మాట్లాడామన్నారు. దీనిని అజిత్రోమైసిన్, డాక్సిసైక్లిన్‌లతో తగ్గించుకో వచ్చని సూచించారు. ఇప్పటి వరకూ నమోదైన మరణాలు స్క్రబ్ టైఫస్ వల్ల మాత్రమే కాదని.. ఆల్రెడీ వ్యాధి ఉండి, ఇది వచ్చాక మరణించిన కేసులు ఇవన్నీ అని కమిషనర్ వీరపాండ్యన్ వివరించారు.

**అన్ని ప్రభుత్వాసుత్రుల్లో స్క్రబ్ టైఫస్‌కు ట్రీట్‌మెంట్ ఉందని**

కర్ణాటకలో గత ఏడాది 1,689 స్క్రబ్ టైఫస్ కేసులు.. ఈ ఏడాది 1,870 కేసులు వచ్చాయన్నారు. అలాగే తమిళనాడులో గతేడాది 6,925 స్క్రబ్ టైఫస్ కేసులు.. ఈ ఏడాది 7,380 కేసులు వచ్చాయని తెలిపారు. తెలంగాణలో గతేడాది 309.. ఈ ఏడాది 183 కేసులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుత్రుల్లో స్క్రబ్ టైఫస్‌కు ట్రీట్‌మెంట్ ఉందని స్పష్టం చేశారు. జ్వరం వచ్చిన 5వ రోజు నుంచీ 20వ రోజు మధ్యలో స్క్రబ్ టైఫస్ బయటపడుతోందన్నారు.

**ఇక ప్రతీ జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీం**

గుంటూరు, విజయవాడలలో జినోమ్ ల్యాబ్‌లను యాక్టివేట్ చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయ, గ్రామీణ విభాగాలను సైతం అప్రమత్తం చేశామని చెప్పారు. ఇక ప్రతీ జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీం ఉంటుందన్నారు. దీనిపై ప్రతీ వారం సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించామని చెప్పారు. IHIP పోర్టల్‌లో ప్రతీ కేసు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని వారికి స్పష్టం చేశామన్నారు.

# ఇచ్ఛాపురంలో ఉత్సాహంగా ప్రారంభమైన క్రీడాపోటీలు



ఇచ్ఛాపురం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రాజావారి క్రీడా మైదానంలో నియోజకవర్గ స్థాయి గ్రిగ్స్ క్రీడాపోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విప్ డా. బెందాలం అశోక్ క్రీడాజ్యోతిని వెలిగించి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలోని ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల స్థాయిలో గెలిచిన విజేతలు ఈ నియోజకవర్గ స్థాయి పోటీల్లో తలపడనున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ నుంచి బాల బాలికలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



పార్వతీపురం (చైతన్యరథం): మత్తుకు బానిస కావొద్దు.. జీవితాన్ని చిత్తు చేసుకోవద్దని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి పిలుపునిచ్చారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం చర్చి కూడలి వద్ద అభ్యుదయ సైకిల్ యాత్రను వారు ప్రారంభించారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా ఉత్తరాంధ్రలో చేపట్టిన ఈ కార్యక్రమం శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం వరకు కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలు, ఎదురయ్యే పరిణామాలను వారు వివరించారు. చర్చి కూడలి నుంచి నాలుగు రోడ్లు వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీ యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం పాలకొండ సబ్ కలెక్టర్, ఏఎస్పీ, పాలకొండ అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రేవేటు ఉక్కు పరిశ్రమకు భూములు ఇవ్వబోం... రైతుల ఆందోళన



విజయనగరం (చైతన్యరథం): ఏడాదికి రెండు పంటలు పండే భూములను ప్రైవేటు ఉక్కు పరిశ్రమకు ఇవ్వబోమంటూ రైతులు తేల్చి చెప్పారు. సోమవారం గుర్ల మండలం వల్లాపురం, దమరసింగి, బెల్లనపేట, మన్యపురిపేట ఎస్ఎస్ఆర్ పేట మన్యపురిపేట, ఎస్ఎస్ఆర్ పేట, కెల్ల గ్రామాలకు చెందిన రైతులు విజయనగరం కలెక్టరేట్ వద్ద పెద్ద ఆందోళన చేశారు. గేటు వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు బుద్ధరాజు రాంబాబు, కన్వీనర్ మీసాల ప్రసాద్ మాట్లాడుతూ.. తోటపల్లి రిజర్వాయర్ ఏర్పాటుతో వ్యవసాయం, పశు, జీవాల అభివృద్ధితో రైతులు జీవనం సాగిస్తున్నారని చెప్పారు. గ్రామాల్లోని రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు సర్వే చేయడం దారుణమన్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రకృతి, నీటి, వాయు కాలుష్యాన్ని తీసుకురావద్దని కోరారు. ప్రైవేట్ స్టీల్ ప్లాంట్‌కు తమ భూములు ఇవ్వటానికి నిరాకరిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగానికి తోడ్పాటును అందించేందుకు అప్కాబ్ నుంచి అదనపు రుణాలు

● వెల్లడించిన డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున



చీపురుపల్లి (చైతన్యరథం): ఉమ్మడి విజయనగరం జిల్లా రైతాంగానికి తోడ్పాటును అందించేందుకు ఆప్కాబ్ నుంచి అదనపు ఫైనాన్స్ కింద రూ.100 కోట్లు పంట రుణాలను మంజూరు చేయించినట్లు డీసీసీబీ ఛైర్మన్, టీడీపీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున తెలిపారు. సోమవారం చీపురుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఏసీఎస్లో కొత్త సభ్యులకు పంట రుణాల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లా రైతులకు మేలు చేసేందుకు కొద్దిరోజుల క్రితం అమరావతి వెళ్లి ఆప్కాబ్ ఛైర్మన్ను కలిసి అదనపు ఫైనాన్స్ కింద రుణాలు మంజూరు చేయాలని కోరానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్కు జిల్లా ప్రజలపై ఉన్న అభిమానంతో రూ.100 కోట్లు రుణాలు మంజూరు చేశారన్నారు. విజయనగరం జిల్లాలో పీఏసీఎస్ ఛైర్మన్లు, సభ్యులు, సీఈవోలు వారి పరిధిలోని అర్హత ఉన్న రైతులకు పంట రుణాల మంజూరును వేగంగా పూర్తి చేయాలని సూచించామన్నారు.

# చలివేల ఆకట్టుకుంటున్న మన్యం అందాలు

మన్యం (చైతన్యరథం): మన్యంలో రోజురోజుకు పొగమంచు దట్టంగా కమ్మేస్తుంది. శీతాకాల వాతావరణం నెలకొనడంతో పొగమంచు దట్టంగానే కురుస్తుంది. దీంతో జిల్లా కేంద్రం పాడేరులో తెల్లవారుజాము నుంచి ఉదయం పది గంటల దట్టంగా పొగమంచు ఉంటుంది. తాజా వాతావరణం పర్యాటకులకు కనువిందు చేసేలా ఆహ్లాదకరంగా ఉంది. అరకులోయ, వంజంగి, తాజంగి సందర్శనకు వచ్చే పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నది.

# పేదలకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్

**●38మందికి 15.50 లక్షలు చెక్కులు అందజేసిన మంత్రి నిమ్మల**



పాలకొల్లు (చైతన్యరథం): పేద, మధ్యతరగతి వర్గాలకు వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసాను కల్పిస్తుందని రాష్ట్ర జలవనుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులోని కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన 38 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 15.50 లక్షల చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానవత్వంతో పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఏ ఒక్కరికి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్క రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. జగన్ పాలనలో అవృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి కందుల



నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో శ్రీకోటసత్తెమ్మ అమ్మవారిని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ సోమవారం దర్శించుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని చీర, సారె సమర్పించారు. ఆయనకు ఆలయ అధికారులు వేదమంత్రాలతో ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్యప్రకాష్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చలిమంటలు అంటుకొని బాలికకు తీవ్ర గాయాలు

బుట్టాయగూడెం (చైతన్యరథం): ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడెంలో చలిమంటలు అంటుకొని బాలిక తీవ్రంగా గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమరం పుల్లారావు, కల్పన దంపతుల కుమార్తె స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతుంది. సోమవారం ఇంటి దగ్గర చలిమంట కాగుతూ ప్రమాదవశాత్తు అందులో పడింది. తీవ్రంగా గాయపడిన ఆ బాలికను స్థానికులు జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక కూటమి నాయకులు బాధిత బాలికను పరామర్శించి కొంత ఆర్థిక సాయం అందజేశారు.

## పేదవాడి కడుపు నింపడమే మా సిద్ధాంతం

**● జగ్గంపేట ఉచిత అన్నా క్యాంటీన్‌లో అన్నదానం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం) : నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్‌ను సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సందర్శించారు. పేదవాడి కడుపు నింపడమే మా పార్టీ సిద్ధాంతమని పార్టీ అధికారంలో ఉన్నా... లేకున్నా ఈ క్యాంటీన్ పేదల కడుపు నింపుతోందన్నారు. దాతల సహాయంతో నడుస్తున్న క్యాంటీన్ ద్వారా ఎంతో మంది అభాగ్యుల ఆకలిదప్పికలు తీరడం సంతోషంగా ఉందన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఈ ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని, జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని అతిత్వరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, మద్దాల సత్యనారాయణ, సత్యనారాయణ, సర్వసిద్ధి లక్ష్మణరావు, ముంద్రు ఎర్రబాబు, రాయి సాయి, వేములకొండ జోగారావు, పిలా మహేష్, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభ్యున్నతిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

**●అర్హులైన నియోజకవర్గ జర్నలిస్టులకు వారం రోజుల్లో ఉచితంగా ఇంటి స్థలం ఇస్తా**

**●నా కుటుంబ సభ్యులతో పాటే మీ కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తా**

**●జర్నలిస్ట్స్ యూనియన్ సభలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి..**




దెందులూరు (చైతన్యరథం): సమాజ అభ్యున్నతిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, వ్యవస్థలో జరిగే తప్పులను నిష్పక్షపాతంగా ఎత్తిచూపటమే అసలైన జర్నలిజం అని, జర్నలిస్టుల కుటుంబాలను సైతం తమ సొంత కుటుంబ సభ్యులుగా వారి సంక్షేమానికి అండగా నిలుస్తానని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ దెందులూరు నియోజకవర్గ స్థాయి సమావేశం సోమవారం ఉదయం పెదవేగి మండలం పెదవేగి గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో ముందుగా సుదీర్ఘకాలంగా జర్నలిజంలో సేవలు అందించి, ఇటీవల కాలంలో అసువులు బాసిన జర్నలిస్టు మిత్రుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు అందరూ మౌనం పాటించారు. పెదవేగి మండలం ఆంధ్రజ్యోతి పత్రిక సీనియర్ రిపోర్టర్ తాతా సూరిబాబు అధ్యక్షులుగా ఏర్పడిన దెందులూరు నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీకి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "వ్యక్తిగత విద్వేషాల వల్ల, రాజకీయ ప్రలోభాల వల్ల, ఉద్దేశపూర్వకంగా కొంత అవమానకరంగా ఉండేలా వ్యక్తిగత హననం లక్ష్యంగా చేసుకుని కొందరు జర్నలిస్టులు రాతలు రాయడం వల్ల సమాజంలో కొన్ని అనవసర అవాంతరాలు, సమస్యలు వస్తున్నాయి అని అన్నారు. ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులతో తనకి దాదాపు 30 సంవత్సరాలుగా పరిచయం ఉందని, అయితే ఇన్ని ఏళ్ల పరిచయ కాలంలో ఏనాడు మరొక వ్యక్తిపై చెడు వార్తలు రాయమని నేను ఎవరిని కోరలేదని, తనపై ఏదైనా తప్పుడు వార్తలు వస్తే వాటిపై వివరణ కోరతానే తప్ప, ఎదుటి వ్యక్తులపై తప్పుడు రాతలు రాయమని, చెడు రాతలు రాయమని ఏ రోజు ఎవరిని అడగలేదని, ఇక ముందు కూడా అడగబోనని స్పష్టం చేశారు. వ్యవస్థలో జరిగే తప్పిదాలను నిష్పక్షపాతంగా ఎత్తి చూపటమే జర్నలిజమని, మంచి ఉంటే మంచి అని, చెడు ఉంటే చెడును బయటకు తీసుకురావడంలో జర్నలిజం పాత్ర వెలకట్టలేనిదని, అటువంటి నిష్పక్షపాత నిస్వార్థ విధానాలను అవలంబించే ప్రతి జర్నలిస్టును తాను ఎల్లప్పుడూ గౌరవిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఏదైనా సమస్యలు ఉన్నా కూడా వాటిని జర్నలిస్టు మిత్రులు తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడంకి కృషి చేస్తానని తెలిపారు. తమ సొంత కూటమి నాయకులు కార్యకర్తల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఏ విధమైనటువంటి సంక్షేమాన్ని అమలు చేయగలుగుతుందో జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమానికి సైతం అటువంటి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు జరిగేలా చర్యలు చేపడతామని,నియోజకవర్గంలో ఏ జర్నలిస్టు కుటుంబానికి ఎటువంటి సమస్య ఉన్న తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఇళ్లు లేని జర్నలిస్టులకు, అర్హత పొందిన వారికి త్వరలోనే స్థలాలు, ఇళ్లలు అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధా, పెదవేగి సొసైటీ చైర్మన్ తాతా సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ తాతా శ్రీ రామ్ మూర్తి, సహా పలువురు సీనియర్ జర్నలిస్టులు, నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి దశలవారీగా చర్యలు

**● ఏలూరులో రహదారుల విస్తరణ పనులను పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే బడేటి చంటి**



ఏలూరు (చైతన్యరథం): అభివృద్ధి యజ్ఞంలో భాగంగానే అవసరమైన ప్రాంతాల్లో రహదారుల విస్తరణ పనులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదేలక్ష్యంతో భవిష్యత్తులో మరిన్ని రహదారుల నిర్మాణానికి దశలవారీగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బడేటి చంటి పరుగులు పెట్టిస్తున్నారు. దీనిలో భాగంగానే నిత్యం రద్దీగా ఉండే స్థానిక తంగెళ్ళమూడి నుండి జంగారెడ్డిగూడెం వైపు వెళ్ళే రోడ్డుతో పాటూ, చింతలపూడి వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులు చివరిదశకు చేరుకున్నాయి. సోమవారం ఉదయం రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఆయన... అనంతరం ఆ ప్రాంతంలోని దుకాణ యజమానులతో స్వయంగా మాట్లాడారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా వాహనాలు పార్కింగ్ చేసేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులను శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఇదేక్రమంలో తంగెళ్ళమూడి రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్‌క్యాప్ నిధులు కోటి 10లక్షల రూపాయలు, కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ 24లక్షల రూపాయలు మొత్తం కలిసి కోటి 34లక్షల రూపాయలతో ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టామన్నారు. ఎండ్ టూ ఎండ్ రోడ్డే లక్ష్యంగా అన్నిప్రాంతాల్లోనూ ఇదే విధానాన్ని అవలంభించనున్నామన్న ఆయన,,, తద్వారా వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని వెల్లడించారు. ఇదేక్రమంలో ఇక్కడి దుకాణ యజమానులు పార్కింగ్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా లారీలను రోడ్డు పక్కన నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో లారీ యజమానులు కూడా సహకరించాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, పాల్గొన్నారు.

# కొవ్వూరులో సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

కొవ్వూరు (చైతన్యరథం): తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం, తిరుగుడు మెట్ట, అన్నదేవరపేట, తాళ్లపూడి మరియు చాగల్లు మండలం ఊనగట్ల, దారవరం, చాగల్లు, మార్కొండపాడు, చంద్రవరం గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు మంజూరు కాబడిన రూ. 6,01,327 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, అర్జిల్లి రామకృష్ణ, ఆళ్ల హరిబాబు, సూరపని చిన్ని, సూర్యదేవర రంజిత్, బొడ్డు కేశవ్, కూచిపూడి గణపతి, పెనుమాక జయరాజు, దొంగ రామకృష్ణ, తాళ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా గుంటూరు జీటీ రోడ్డులో గుంతలు పూడ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**•ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యాలకు కొంతమంది అధికారులు తూట్లు పొడుస్తున్నారని, ప్రజా సమస్యల గురించి తాను ఎన్నిసార్లు విజ్ఞప్తులు, వినతి పత్రాలు అందజేసిన అధికారులు ఏ కారణంతో పనులు చేయకుండా, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేలాగా ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ప్రధాన రహదారుల్లో కనీసం గుంతలు పూడ్చే ప్రయత్నం చేయకపోవటం దేనికి సంకేతమో అధికారులు చెప్పాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేస్తూ, సోమవారం గుంటూరు మస్తాన్ దర్గా వద్ద జీటీ రోడ్డులో ప్రమాదకర స్థాయిలో ఏర్పడిన గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి స్వయంగా ప్రారంభించారు. అనంతరం గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ... గుంటూరు నగరానికి జీటీ రోడ్డు అత్యంత కీలకమైన ప్రధాన రహదారి అయినప్పటికీ గత సంవత్సరం నుంచి పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, రోజూ వందలాది వాహనాలు, బస్సులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుండటంతో ప్రజలు తీవ్రమైన ప్రమాదాలకు గురవుతున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాట్ హెూల్ ఫిల్లింగ్ కోసం ప్రభుత్వ నిధులతో ప్యాచ్ వర్క్ చేసినప్పటికీ, ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, కొత్త రోడ్డు మంజూరు, పాట్ హెూల్ ఫిల్లింగ్ కోసం ఆర్ అండ్ బి, మున్సిపల్ కార్పొరేషన్, కలెక్టర్, కమిషనర్, సీఎస్ స్థాయివరకు అనేకసార్లు వినతులు ఇచ్చినా స్పందన లేకపోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా తన సొంత నిధులతో కంకర, డస్ట్ తెప్పించి ఈరోజు గుంతలు పూడ్చే శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. తాను స్వయంగా స్కూటీపై వెళ్లినప్పుడు కూడా ఈ గుంతల వల్ల ప్రమాదానికి గురయ్యానని, ఇక సామాన్య ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ఖాళీస్థలాలు, వీధి కుక్కల బెడద, వీధి దీపాలు, డ్రైన్లు వంటి సమస్యలపై కూడా ఎన్నిసార్లు కోరినా అధికారుల నుంచి నిర్లక్ష్యమే ఎదురవుతోందని విమర్శించారు. ప్రజా ప్రతినిధిగా సమస్యలను లేవనెత్తడం తన బాధ్యత అని, ఆర్డర్లు వేయడం తన విధానం కాదని స్పష్టం చేస్తూ, చిన్న చిన్న సమస్యలను అయినా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అధికారులను కోరారు. త్వరితగతిన జీటీ రోడ్డుకు పూర్తిస్థాయి శాంక్షన్ మంజూరు చేసి తారుతో నిర్మాణం చేసి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు. అధికారులు ముందుకొచ్చి బాధ్యతగా పని చేయకపోతే ఇలాగే ప్రజల తరపున తాము బరిలోకి దిగుతామని హెచ్చరించారు.

# విద్యావిధానాల అమల్లో మంత్రి లోకేశ్ ప్రజాభిప్రాయానికి విలువ ఇస్తున్నారు : ప్రత్తిపాటి



**ప్రజల ఆలోచనలకి అనుగుణంగానే విద్యావిధానాలు..**

చిలకలూరిపేట (చైతన్యరథం): దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్మ ఎంతో కష్టపడి ఆ స్థానానికి వచ్చారని, ఒక లక్ష్యంతో జీవితాన్ని కొనసాగించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళామూర్తులను బాలికలు ఆదర్శంగా తీసుకొని విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితాల్ని కొనసాగించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో రూ.70 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన తరగతి గదులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.. ముందుగా మహాత్మాగాంధీ, కస్తూర్బా గాంధీ, సావిత్రిబాయి పూలే, బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన వారిని, ఉపాధ్యాయుల్ని అభినందించారు. విద్యార్థినులు తమ ప్రతిభతో తయారుచేసిన వివిధ రకాల ఆవిష్కరణల్ని పరిశీలించి వారిని అభినందించిన అనంతరం ప్రత్తిపాటి సభను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోని బాల, బాలికలకు మెరుగైన విద్యాబోధన అందించాలన్న గొప్ప లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. సబ్జెక్ట్ కు ఒక టీచర్ ఉండాలన్న నిర్ణయం లోకేశ్ దేనని, మరెవరూ ఆ విద్యాశాఖ నిర్వహించినా ఆది సాధ్యమయ్యేది కాదన్నారు. విద్యార్థులు ధరించే యూనిఫామ్ మొదలు, బోధనాంశాలు.. స్టడీ మెటీరియల్.. భోజనం.. ల్యాబ్ లు, కంప్యూటర్ బోధన వంటి వసతుల కల్పనలో లోకేశ్ ఉదారంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి తీసుకునే ప్రతి నిర్ణయంపై మంత్రి లోకేశ్ ప్రజాభిప్రాయం తీసుకుంటున్నారని, వారి ఆలోచనలకి అనుగుణంగానే రాష్ట్రంలో బోధనావిధానాల్లో మార్పులు చేశారన్నారు. చిలకలూరిపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అభివృద్ధికి కూడా ప్రభుత్వం రూ.1.60లక్షలు కేటాయించి దన్నారు. మొత్తం నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న పాఠశాలల అభివృద్ధికి దాదాపు రూ.6 కోట్లపైన నిధులు అందించారని ప్రత్తిపాటి తెలిపారు.

విద్యతోనే పేదరికం.. సమాజ అంతరాలు తొలగిపోతాయని, ప్రాథమిక విద్యాభ్యాసంతో పాటు, పది, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించినప్పుడే ఉన్నత చదువులు తేలికవుతాయన్నారు. విద్యార్థుల అవసరాల్లో అతి ముఖ్యమైన ఆటస్థలం కేటాయింపుపై కూడా త్వరలోనే దృష్టి పెడతామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఆడపిల్లల చదువు ఇంటికే వెలుగనే నిజాన్ని బాలికలు నిజం చేయాలన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులందరి చదువులు పూర్తయ్యేనాటికి వారికి అవసరమైన ఉద్యోగాలు వారికై ఎదురు చూసేలా కూటమిప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జ్ తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరి హరిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ మాధవి లత, ఎంఈవో నారాయణ రెడ్డి, కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పామర్రు (చైతన్యరథం): విద్యుదాఘాతంతో ఓ ప్రైవేటు ఎలక్ట్రిషియన్ మృతి చెందాడు. ఈ ఘటన పామర్రులోని బల్లిపర్రులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన విజయ్బాబు (51) ఎలక్ట్రిషియన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం గ్రామంలో ఓ ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి విద్యుత్ సరఫరా అవుతున్న స్తంభం పైకి ఎక్కాడు. తీగలను ముట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పామర్రు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



చిలకలూరిపేట (చైతన్యరథం): చిలకలూరిపేట వద్ద ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన బీటెక్ విద్యార్థులు యశ్వంత్ సాయి, వాసు కుటుంబ సభ్యులను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సోమవారం పరామర్శించారు. వినుకొండ నియోజకవర్గం, నూజెండ్ల మండలం, ములకలూరు గ్రామంలోని బాధితుల ఇంటికి వెళ్లిన జీవీ... మృతుల కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల తన విచారం తెలియజేశారు. జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు జీవీ వెంట ఉన్నారు.

# విజయవాడ వేదికగా 11వ ఐజేయు జాతీయ ప్లీనరీ

**• వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు...**

**•బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి పార్థసారథి, ఎంపీ కేశినేని**



విజయవాడ (చైతన్యరథం): ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ 11వ జాతీయ ప్లీనరీ బ్రోచర్‌ను సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, లోక్‌సభ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), సి.ఆర్.మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఆవిష్కరించారు. మంత్రి కొలుసు పార్థసారథి కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ప్లీనరీని పురస్కరించుకుని ప్రచురించ తలపెట్టిన సావనీర్ బ్రోచర్‌ను కూడా ఆవిష్కరించారు. ఫిబ్రవరిలో ఐ.జే.యూ. 11వ జాతీయ ప్లీనరీ విజయవాడలో జరగనున్న నేపథ్యంలో దేశం నలుమూలల నుండి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్‌కు అనుబంధంగా ఉన్న 27 రాష్ట్రాల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన 350 మంది ఎన్నికైన ప్రతినిధులు ప్లీనరీకి హాజరుకానున్నట్లు ఐజేయు నాయకులు మంత్రి పార్థసారధి, ఎంపీ కేశినేని శివనాథ్‌కు వివరించారు. ప్లీనరీని విజయవంతం చేయడానికి విజయవాడ పౌరసమాజ ప్రముఖులతో ఇటీవల ఆహ్వానసంఘం ఏర్పాటు అయ్యిందని తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) చీఫ్ పాట్రన్‌గా, సి.ఆర్.మీడియా అకాడమీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ చైర్మన్‌గా, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా, యూనియన్ ప్రధాన కార్యదర్శి కే.జయరాజ్ కోశాధికారిగా ఈ ఆహ్వానసంఘం ఏర్పాటు అయ్యిందని పేర్కొన్నారు. విజయవాడలో ఫిబ్రవరిలో తలపెట్టిన ప్లీనరీ విజయవంతం కావాలని మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ.జే.యూ. సెక్రటరీ జనరల్ డి.సోమసుందర్, ఎ.పి.యు.డబ్ల్యు.జే. అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కే.జయరాజ్, ఉపాధ్యక్షుడు చావాలి, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి డి.నాగరాజు, ఎ.పి.ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.విజయభాస్కర్, ఉపాధ్యక్షుడు సాంబశివరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, టిడిపి యువనాయకుడు, ఎన్నారై వల్లభనేని గిరిబాబు పాల్గొన్నారు.

# ప్రాణ సంకటంగా మారిన మార్జాలం

బాపట్ల (చైతన్యరథం): పిల్లికి చెలగాటం... ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా.. రెండు పిల్లులు తెచ్చిన తంటా ఒకరికి నిజంగానే ప్రాణం మీదకి తెచ్చింది.. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్లజిల్లా మార్టూరులో చోటుచేసుకున్న ఈ ఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. బాపట్ల జిల్లా మార్టూరులోని గొట్టిపాటి హనుమంతరావు కాలనీలో నివాసం ఉండే షేక్ బాజీ (25) అదే కాలనీలో నివాసముండే బాజీ (50) అనే వ్యక్తికి కొద్దిరోజుల క్రితం రెండు పిల్లి పిల్లలను పెంచుకునేందుకు ఇచ్చాడు.. అంతవరకు బాగానే ఉంది. ఆ తరువాత తాను ఇచ్చిన రెండు పిల్లి పిల్లలకు సంబంధించి డబ్బు ఇవ్వమని షేక్ బాజీ.. పిల్లలను తీసుకున్న వ్యక్తిని అడిగాడు. ఇక్కడే అసలు కథ మొదలైంది.. ఇద్దరి మధ్య వాదన జరిగింది. ఇది కాస్త చినికి చినికి గాలి వానలా మారి ఘర్షణకు దారి తీసింది. ఫలితంగా ఇరువురి మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ క్రమంలో పిల్లలను తీసుకున్న ఎస్కే బాజీ కత్తితో.. షేక్ బాజీ ఇంటికి వెళ్లి బెదిరించాడు. ఈ ఘర్షణలో బాజీని పొట్టలో కత్తితో పొడిచాడు ఎస్కే బాజీ.. దీంతో అతనికి తీవ్ర గాయమైంది.. తీవ్ర రక్త స్రావంతో గాయపడిన షేక్ బాజీని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలాఉంటే.. కత్తితో దాడి చేసిన బాజీ స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు.

# ప్రజా దర్బార్‌కు సమస్యల వెల్లువ



ఒంగోలు, (చైతన్యరథం): ఒంగోలు పార్టీ కార్యాలయంలో ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు. ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని, వారి నుండి నేరుగా వినతులు స్వీకరించారు. ఒంగోలు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ప్రజా ద ర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యేకి తెలియజేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాల మంజూరు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను పిలిచి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకున్నారు.

# ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసమే పల్లెనిద్ర

## గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ వెల్లడి



గంగాధరనెల్లూరు, (చైతన్యరథం): ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసు కోవడానికి తాను పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. సోమవారం రాత్రి శ్రీరంగరాజపురం మండలం పాతపాళెం లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి గ్రామాన్ని చేరుకున్న ఎమ్మెల్యే కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల వద్ద నుంచి వ్యక్తిగత సమస్యలు వింటూ అర్జీలను స్వీకరించారు. అనంతరం పంచాయితీలో డ్రైనేజీలు కోట్లు గ్రామాలకు పక్క గృహాలు రోడ్డు లతో పాటు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలకు సంబంధించి అధికారులకు ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో కలవడం కోసమే రాత్రిపూట పల్లెనిద్ర పథకంతో ప్రజల మధ్య గడుపుతున్నాను అన్నారు శ్రీరంగరాజపురం మండలం తనకు సొంత మండలం అని తన బంధువులు ఈ మండలంలో ఎక్కువగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం మంచి పనులు చేస్తున్నాయని తాను ఎవరిని ఇబ్బందులు పెట్టడం లేదని ప్రభుత్వ పథకాలను అందరూ చదివిన చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామన్నారు. డ్రైనేజీ రోడ్ల కోసం నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరగలేదన్నారు. ప్రభుత్వ పథకాలను పేరుపేరునా వివరించారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలను కోరారు. గ్రామస్తులతో కలిసి పని నిద్ర చేశారు. ఎస్ఐ సుమన్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లోకనాథపిళ్ళై, ఎంపీడీవో వనజ,మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర నాయుడు, జిల్లా నాయకులు భాస్కర్ నాయుడు, బాలాజీ నాయుడు, గిరి, సింగల్ విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి,సూరి రెడ్డి, లతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు నాయకులు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల బాలికల హాస్టల్ ఆకస్మి తనిఖీ

### విద్యార్థినులతో ముచ్చటించి ఆరా తీసిన మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): పట్టణంలోని ఉదయమే గిరిజన బాలికల హాస్టల్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, నీటి సరఫరా, పరిశుభ్రత వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు.హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థులతో మంత్రి సవితమ్మ నేరుగా ముచ్చటిస్తూ వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. భోజనంలో ఏవైనా లోపాలు ఉన్నాయా, నెలకు అందే వస్తువులు సమయానికి అందుతున్నాయా, చదువుకు కావాల్సిన వాతావరణం సరిగా ఉన్నదా అంటూ ప్రతి అంశాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్‌లో భద్రతా ఏర్పాట్లు,, వంట గది పరిశు భ్రత, గదుల శుభ్రత, వైద్య పరీక్షల రెగ్యులర్ ఫాలోఅప్‌పై కూడా మంత్రి ప్రత్యేకంగా పరిశీలించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామంతో పాటు యోగా వంటివి చేయాలని మంత్రి సవితమ్మ విద్యార్థులకు సూచించారు. హాస్టల్ అభివృద్ధి కోసం ఇంకా అవసరమైన సదుపాయాల కోసం, త్వరలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# పీ4 కింద 42 కుటుంబాలను దత్తత తీసుకున్న రెడ్‌క్రాస్ సొసైటీ

## నిత్యావసరాలు, దుస్తులు అందజేసిన ఆర్డీవో వంశీకృష్ణ

కావలి, (చైతన్యరథం): పీ-4 పథకం క్రింద 42 గిరిజన కుటుంబాలను రెడ్ క్రాస్ దత్తత తీసుకుంటున్నట్లు కావలి రెడ్ క్రాస్ అధ్యక్షుడు, ఆర్డీవో ఎం. సన్నీ వంశీకృష్ణ తెలిపారు. సోమవారం రెడ్ క్రాస్ భవనంలో ఆర్డీవో మాట్లాడుతూ కావలి పట్టణ శివారులోని చెరువు కట్ట గిరిజన సంఘంలో స్థానిక వార్డు సచివాలయ సిబ్బందితో కలసి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ బృందం సర్వే చేసి 42 కుటుంబాలను గుర్తించిందని అన్నారు. అందులో 10 కుటుంబాల్లోని యువతులకు కుట్టు శిక్షణ లేదా ఇతర నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. 30 కుటుంబాల్లోని విద్యార్థులకు విద్యాపరమైన శిక్షణ, పాఠశాలకు వెళ్లేందుకు సైకిళ్లను అందజేస్తామన్నారు. ఐదుగురు ఒంటరి వృద్ధ మహిళలకు ప్రతి నెలా బియ్యం, నిత్యావసర సరకులు అందజేస్తామని తెలిపారు.






ఒంగోలు నగరంలోని జిజిహెచ్ ఆడిటోరియం ప్రకాశం జిల్లా బంగారు పథకాన్ని, ఎర్రగొండపాలెం యాస్పిరేషనల్ బ్లాక్ విజయం సాధించడంలో భాగస్వాములైన ప్రభుత్వ సిబ్బందికి అభినందన కార్యక్రమాన్ని జిల్లా ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి స్వామి, కలెక్టర్ పి రాజాబాబు, వై పాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు

# అగ్ని ప్రమాద బాధితులకు సాయం

## అందజేసిన ఎమ్మెల్యే కాకర్ల అనుచరులు

కలిగిరి, (చైతన్యరథం): పడమర గుడ్లదోన పంచాయతీలోని ఎస్సీ కాలనీలో నివసించే బుట్టి శ్రీనివాసులు ఇంటిలో జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమై, బట్టలు, గృహోపకరణాలు సహా అన్ని వస్తువులు బూడిదయ్యాయి. ఈ దుర్ఘటన విషయం స్థానిక నాయకులు రాధాకృష్ణ, రమేష్ ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్‌కు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తక్షణ సహాయంగా, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ?10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయాన్ని స్థానిక నాయకులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఆపదలో వెంటనే స్పందించి సహాయం అందించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు బాధిత కుటుంబం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# నెల్లూరులో ఇంటింటికీ టీడీపీ

## సమస్యలు తెలుసుకున్న కార్యకర్తలు

నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ సూచనలతో పార్టీ శ్రేణులు నెల్లూరు నగరంలోని 43వ డివిజన్లో "హర్ ఘర్ నారాయణ సార్" కార్యక్రమంలో ప్రతి రోజు ఉదయం నుండి ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి వారి అభిప్రాయ సేకరణ చేశారు. నెల్లూరు నగరంలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించి వారు ఎదుర్కుంటున్న ఏమైనా సమస్యలు ఉంటే విని, ఆ సమస్యల్ని పరిష్కరించాటానికి ఈ "హర్ ఘర్ నారాయణ సార్" కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరించాటానికి ఉపయోగకరంగా ఉన్నందుకు డివిజన్లోని టీడీపీ కమిటీ సభ్యులకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అనాథ బాలలకు అండగా టీడీపీ

## మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి మంత్రి సవిత భరోసా



పెనుకొండ, (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త భజంత్రి గోపాల్ (45) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఎనిమిదేళ్ల క్రితం భార్యను కోల్పోయారు. అనాథలైన ఇద్దరు ఆడబిడ్డలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పరామర్శించారు. పెద్ద కుమార్తె అక్షిత, హిందూపురం సువర్ణ భారతీ జూనియర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. రెండవ కుమార్తె వందన, పరిగి కెజిబివి పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. ఏ పరిస్థితిలోనూ ఇద్దరు విద్య మానుకోకుండా బాగా చదువుకోవాలని తెలిపారు.

**కాలేజీ యాజమాన్యంతో చర్చలు, వైద్యవిద్యకు మంత్రి సాయం**

అక్షిత చదువుతున్న సువర్ణ భారతీ జూనియర్ కళాశాల యాజమాన్యంతో మంత్రి సవిత మాట్లాడారు. కాలేజీ ఫీజుల పూర్తిగా తగ్గిస్తామన్నారు. భవిష్యత్తులో అక్షిత వైద్యవిద్య చేసేందుకు అవసరమైన సహాయం అందిస్తామని కళాశాల యాజమాన్యం హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలి

## అధికారులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదేశం



కళ్యాణదుర్గం, (చైతన్యరథం): ప్రజలు తమ సమస్యలతో వస్తే వాటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పేర్కొన్నారు..నేడు ప్రజావేదికలో పలు కాలనీలకు చెందిన మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు దృష్టికి తీసుకువచ్చారు. నార్తు ఉన్నత పాఠశాల సమీపంలో కాలనీకి రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నామని, బలిజ కల్యాణమంటపం వెనుక విద్యుత్ లైను లేక ఇబ్బంది పడుతున్నామని మహిళలు విన్నవించగా వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ ఏఈకి ఫోన్ చేసి బలిజ కల్యాణమంటపం వెనుక కాలనీకి విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విద్యుత్ వైర్లు లాగి, అవసరం ఉంటే ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.

# భారత క్రికెట్‌లో మెరిసిన రాయలసీమ బిడ్డ దీపిక

## 2,00,116 ఆర్థిక ప్రోత్సాహం ప్రకటించిన మంత్రి సవిత



మడకశిర, (చైతన్యరథం): భారత క్రికెట్‌లో మెరిసిన నక్షత్రం కుమారి దీపికా అని మంత్రి సవిత అన్నారు. మన జిల్లాకే గర్వకారణమైన భారత అంధ మహిళల క్రికెట్ టీమ్ కెప్టెన్ కుమారి దీపికా అంతర్జాతీయ స్థాయిలో భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ ప్రజల ప్రశంసలు అందుకుంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి మడకశిరలో ఘనమైన అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి, సినీ నటుడు సాయి కుమార్, కర్ణాటక స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులు మహంతేష్ హాజరయ్యారు. ముందుగా మడకశిర ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం కళాశాల మైదానంలో అభినందన సభ నిర్వహించారు. సభలో మంత్రి సవిత గారు మాట్లాడుతూ దీపికా మన అందరికీ ఆదర్శమన్నారు. "దృష్టిలోపం ఉన్నప్పటికీ దృఢ సంకల్పం, క్రమశిక్షణ, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని దీపికా నిరూపించింది. మడకశిర గర్వకారణమైన ఈ ముద్దుబిడ్డ ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ఠను మరొకసారి నిలబెట్టింది" అని మంత్రి ప్రశంసించారు. దీపికా కృషికి గుర్తింపుగా ?2,00,116 ఆర్థిక ప్రోత్సాహాన్ని ప్రకటించారు. క్రీడాకారుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారి దీపికా ప్రతిభను కలెక్టరు, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశికి సమగ్ర భద్రతా ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సమీక్ష

తిరుపతి, బీవైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలు సమీపిస్తున్న నేపథ్యంలో తిరుమలలో భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆధ్వర్యంలో కామండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసేలా ముందస్తు చర్యలపై అధికారులు విస్తృతంగా చర్చించారు. వైకుంఠ ద్వార దర్శనాల కారణంగా భారీ రద్దీ అనివార్యం కావడంతో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, లైన్ మేనేజ్‌మెంట్, పాదచారి మార్గాల భద్రత, అత్యవసర స్పందన బృందాల నియామకం వంటి ముఖ్య అంశాలపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా తిరుమలలో అదనపు హెల్ప్‌డెస్క్‌లు, చైల్డ్ మిస్సింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. భక్తుల గమనం సాఫీగా సాగేందుకు కలెక్టర్ కార్యాలయం, టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం మరింత బలపడేలా చర్యలు చేపట్టనున్నారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అదనపు భద్రతా సిబ్బందిని మోహరించామని, సీసీటీవీ పర్యవేక్షణను బలోపేతం చేసినట్లు ఎస్పీ తెలిపారు. క్విక్ రెస్పాన్స్ టీమ్స్, అంబులెన్స్ మార్గాలు, హెల్త్ సపోర్ట్, ఫైర్ సర్వీసెస్‌తో సమన్వయం అంశాలను కూడా సమీక్షించారు. భక్తుల సౌకర్యం, భద్రత, శాంతిభద్రతలే తొలి ప్రాధాన్యతగా, వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో జిల్లా మొత్తం పోలీసు బలగాలు మరింత అప్రమత్తంగా పనిచేస్తాయని ఎస్పీ స్పష్టం చేశారు.

# రింగు రోడ్డుతో కర్నూలు ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

కర్నూలు, (చైతన్యరథం): నగరంలో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. కూడళ్ల వద్ద వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. బస్సులు, భారీ వాహనాలు వలయ మార్గంలో వెళ్లేలా సన్నాహాలు చేస్తున్నారు. నగరంలో భారీ వాహనాలు తిరగకుండా నేరుగా బైపాస్ రోడ్డుపై వెళ్తూ రింగ్ రోడ్డుకు అనుసంధానం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నగరపాలక, ఆర్‌అండ్బ అధికారులు రింగ్ రోడ్డు నిర్మిత ప్రాంతాలను పరిశీలించారు. పనులు పూర్తైతే ట్రాఫిక్ సమస్యలు కొంతమేర తీరుతాయి. రానున్న రోజులను దృష్టిలో ఉంచుకొని ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలకు అధికారులు రంగం సిద్ధం చేశారు. మాస్టర్ ప్లాన్ ఆధారంగా రెండు వందల అడుగుల వెడల్పుతో 17 కి.మీ.ల మేర రింగ్ రోడ్డు ఏర్పాటుకు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే నగరపాలక, ఆర్‌అండ్బ అధికారులు రింగ్ రోడ్డు ఏర్పాటుచేసే ప్రాంతాన్ని పరిశీలించారు. మూడు నెలల్లో డీపీఆర్ తయారు చేయనున్నారు. రింగ్ రోడ్డు ప్రతిపాదిత ప్రాంతంలో ఎన్ని వాహనాలు తిరుగుతున్నాయో అంచనా వేస్తారు. నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తారు. కల్లూరు పట్టణం లక్ష్మీపురం బైపాస్ నుంచి కోడుమూరు రోడ్డు పెద్దపాడు సమీపం వరకు 7.2 కి.మీ.లు ఉంటుంది. పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుంచి హైదరాబాద్ రహదారి ఎన్హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు 9.9 కి.మీ.లు మేర రింగ్ రోడ్డు అనుసంధానం చేస్తారు. సూరత్ హైవే మీదుగా వాహనాలు వెళ్లకుండా కోడుమూరు మార్గాన్ని ఉపయోగించేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. భవనాలు, ప్రైవేటు భూములు కోల్పోకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కువ భాగం ప్రభుత్వ భూమిలో వెళ్లేలా సన్నాహాలు చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తైతే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ తెలిపారు.




# ఘనంగా కాణిపాక దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

కాణిపాకం, (చైతన్యరథం): స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయం మీటింగ్ హాల్లో సోమవారం రోజు మొదటి ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, దేవస్థానం ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది, మొదటిగా ధర్మకర్తలి సభ్యురాలు టీ.వీ రాజ్యలక్ష్మి ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది, తరువాత సభ్యులు, అధికారులు, సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు, తరువాత తొలి అంశం వేద పాఠశాల పై ప్రభుత్వానికి నివేదిక పంపుటకు ఆమోదం తెలిపారు, తరువాత ఇటీవల టీటీడీ 25 కోట్ల రూపాయలతో అతిథిగృహం, కళ్యాణ మండపాలు నిర్మాణమునకు ఆమోదం తెలిపారు, తర్వాత పుష్కరిణి మార్పిడి టెండర్లు పిరవడానికి ఆమోదం తెలిపారు, వివిధ అంశాలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజు నాయుడు, సుధాకర్ రెడ్డి, సుబ్బా రెడ్డి, నరేష్, పద్మలత, అనసూయ, వసంత, కృష్ణవేణి, రాజ్యలక్ష్మి, సునీత, చంద్రకళ, శ్రీవాణి, ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓలు ప్రసాద్, ధనంజయ, మాధవ రెడ్డి, ధనపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సమైక్య భారత విశ్వరూపం.. వందేమాతరం!

## 150 ఏళ్ల వార్షికోత్సవ ప్రారంభ ప్రసంగంలో ప్రధాని మోదీ



'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆ గేయంపై ప్రత్యేక చర్చకు పార్లమెంట్ వేదికయింది. లోక్‌సభలో సోమవారం ప్రధాని మోదీ ఆ చర్చను ప్రారంభించారు. మొత్తంగా ఈ చర్చ కోసం దిగువ సభలో 10 గంటల సమయాన్ని కేటాయించారు. విపక్ష కాంగ్రెస్ తరపున 'వందేమాతరం' పై లోక్‌సభలో పార్టీ ఉప నేత గౌరవ్ గొగొయ్, ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా తదితరులు మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చర్చను ప్రారంభిస్తూ "వందేమాతరం 150వ వార్షిక ఘట్టానికి మనం సాక్షులుగా నిలిచాం. ఈ చర్చ సభ నిబద్ధతను తెలియజేయడంతో పాటు మనం సద్వినియోగం చేసుకొంటే భావితరాలకు కూడా ఉపయోగపడుతుందని చెబుతోంది. దేశం సర్దార్ పటేల్, బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను జరుపుకొంటోంది. వందేమాతరం రాసిన వేళ భారత్ బానిసత్వంలో ఉంది. దానికి 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారు. ఏ వందేమాతరం భారత హక్కు స్వేచ్ఛావాయువులు ఇచ్చేందుకు ఉపయోగపడిందో దాని 100 ఏళ్ల సమయంలో చీకటికాలం నడిచింది. 1947లో ఇదే గేయం మనకు స్వాతంత్ర్యం ఇప్పించింది. ఈ చర్చల్లో అధికార, ప్రతిపక్షాలు లేవు. బంకించంద్ర ఛటర్జీ తొలుత 1875లో దీన్ని రచించారు. తర్వాత తన ఆనంద్‌మఠ్ నవలలో దీన్ని భాగం చేశారు. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛా మంత్రం కాదు. వేదకాలం నుంచి ఈ భూమి నా తల్లి, నేను భూమి పుత్రుడను అని చెబుతుంది. కొన్నాళ్లక్రితం వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలు మొదలైన సమయంలో నేను మాట్లాడుతూ వేల ఏళ్ల సంస్కృతి, స్వాతంత్ర్యం ప్రతిబింబించిందన్నాను. బ్రిటీష్ వారు భారతీయుల్లో ఆత్మన్యూనత నింపేశారు. ఆ సమయంలో బంకించంద్ర ఛటర్జీ భారతీయుల శక్తిని తెలియజేసేలా ఈ గీతాన్ని రచించారు. పరాయి పాలనలో ఉన్న భారతీయుల్లో ఇది ఎన్నో ఆశలు నింపింది. తమ పోరాటం కేవలం భూమి, అధికారం కాదని బానిసత్వ సంకెళ్లను తెంచుకొని సంస్కృతిని పునరుజ్జీవింపజేయడానికే అన్న సందేశాన్ని ఇచ్చింది. ఆంగ్లేయులు విభజించి పాలించే మార్గాన్ని ఎంచుకొన్నారు. ఇందుకు బెంగాల్‌ను ప్రయోగశాలగా మార్చారు. వారికీ తెలుసు, బెంగాల్ శక్తి దేశానికి ప్రేరణగా నిలుస్తుందని. అందుకే ఆ రాష్ట్రాన్ని ముక్కలు చేస్తే దేశం విడిపోతుందని అంచనా వేశారు. దీనికి అనుగుణంగానే బెంగాల్ విభజన జరిగింది. బ్రిటిష్ వారు ఈ పాపం చేసిన సమయంలో వందేమాతరం ఓ శిలలా ఎదురొడ్డి నిలిచింది. నినాదమే ప్రజల్లో ప్రేరణ నింపింది. ఇది భారత్ బలహీనపడకుండా మరింత బలోపేతం చేసింది. బెంగాల్ విభజన జరిగినా... ఓ పెద్ద స్వదేశీ ఉద్యమం పుట్టుకొచ్చింది. వందేమాతరం అన్నిచోట్ల మార్మోగింది" అని మోదీ పేర్కొన్నారు.

## వందేమాతరం గేయ రచయిత పేరుపై లోక్ సభలో రసవత్తర చర్చ



వందేమాతరంపై చర్చ సందర్భంగా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకొంది వందేమాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీని ప్రధాని బంకిం దా అని పలుమార్లు సంబోధించారు. అదే సమయంలో తృణమూల్ ఎంపీ సౌగతా రాయ్ ప్రధాని 'దా' అని సంబోధించడంపై అభ్యంతరం చెప్పారు. సోదరుడు అనే సంబోధించేందుకు బెంగాలీ భాషలో 'దా' అని వాడతారని సాంస్కృతిక దిగ్గజానికి అటువంటి పదం వాడటం సరికాదని పేర్కొన్నారు. బంకిం బాబు" అని ప్రధాని సంబోధించాలని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని వెంటనే స్పందించారు. ఇకనుంచి బంకిం బాబు అనే సంబోధిస్తానని వెల్లడించారు. తన పొరబాటును సరిచేసినందుకు సౌగతా రాయ ధన్యవాదాలు చెబుతూ.. "నేను మిమ్మల్ని దాదా అని సంబోధించవచ్చా..? లేదా దానిపై కూడా ఏమైనా "అభ్యంతరాలున్నాయా..?" అని సరదాగా ప్రశ్నించారు. సోమవారం నాటి చర్చల్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ పాల్గొనలేదు. దీంతో ఎంపీ గౌరవ్ గొగొయ్ ప్రతిపక్షాల తరపున చర్చను ప్రారంభించారు. అయితే రాహుల్ గైర్హాజరు కావడాన్ని భాజపా నేత సీఆర్ కేశవన్ తప్పుపట్టారు.

## బెంగాల్ ఎన్నికల కోసమే తెరపైకి వందేమాతరం

### నెహ్రూ గురించి కూడా చర్చిద్దాం రండి : కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక ఎదురుదాడి



'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆ గేయంపై జరుగుతోన్న చర్చల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ మాట్లాడారు. వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిపెట్టుకొని ఈ చర్చకు తెరతీశారని ఆమె విమర్శించారు. "వందేమాతరం భారత ప్రజల మనసుల్లో మమేకమై ఉంది. ఇది మన జాతీయ గేయం.. ఇప్పుడు మనం దీని గురించి ఎందుకు చర్చించుకుంటున్నాం..? ప్రజా సమస్యల నుంచి దేశాన్ని పక్కదారి పట్టించేందుకు, బెంగాల్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ చర్చను సిద్ధం చేశారు. ప్రజలు వర్తమానం, భవిష్యత్తును వదిలి, గతంలోకి చూడాలని ఈ ప్రభుత్వం కోరుకుంటోంది. ఈ దేశ ప్రజలు సంతోషంగా లేరు. వారిని ఎన్నో సమస్యలు వేధిస్తున్నాయి. కానీ ప్రభుత్వం వాటిని పరిష్కరించే దిశగా చర్చ జరపడం లేదు" అని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆమె వ్యాఖ్యలకు వ్యతిరేకంగా అధికారపక్ష సభ్యులు నినాదాలు చేశారు. అధికారపక్ష సభ్యులకు ప్రియాంక ఒక సలహా ఇచ్చారు. "మీరు నెహ్రూ గురించి మాట్లాడుతూనే ఉన్నారు. కాబట్టి మనం ఒక పనిచేద్దాం. అందుకోసం సమయం కేటాయించుకుందాం, ఆయన గురించి మీరు మాట్లాడాలనుకున్న అంశాలన్నీ ఒక జాబితా చేద్దాం. వాటిపై చర్చిద్దాం. ఇక ఛాప్టర్‌ను అక్కడితో ముగిద్దాం. ప్రజా సమస్యలు గురించి కాకుండా.. ఇప్పుడు మనం వందేమాతరం గురించి చర్చిస్తున్నట్టుగా నెహ్రూ గురించి కూడా చర్చించుకుందాం" అని సూచించారు.

## నిర్వహణా వైఫల్యమే ఇండిగో సంక్షోభానికి కారణం

### పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు ప్రకటన



పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు నాయుడు సోమవారం లోక్‌సభలో ఓ ప్రకటన చేశారు. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులకు సంబంధించిన నిబంధనలను ఇండిగో సరిగా అమలుచేయకపోవడమే. సర్వీసుల రద్దుకు దారితీసిందని వెల్లడించారు. ఈ అంతరాయాలకు ఏవియేషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ సాఫ్ట్వేర్ కారణం కాదని తెలిపారు. "ఇండిగో నిర్వహణ వైఫల్యమే ప్రస్తుత పరిస్థితులకు దారితీసింది. సిబ్బందికి సంబంధించిన రోస్టరింగ్ విధానాన్ని సరిగా అమలుచేయలేదు. ఈ వైఫల్యానికి ఏఎంఎస్ఎస్ సిస్టమ్ కారణం కాదు. గత డిసెంబర్ ఒకటిన రోస్టరింగ్ నిబంధనలకు సంబంధించి ఇండిగోతో సమావేశం నిర్వహించాం. ఆ సంస్థ ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలపై మేం స్పష్టత ఇచ్చాం. అప్పుడు వారు ఎలాంటి సమస్యలను ప్రస్తావించలేదు. ఇక సమస్యను పరిష్కరించేందుకు ఎయిర్లైన్లో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం, కొన్ని రోజులుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న తీవ్ర అంతరాయానికి చింతిస్తున్నాను. ఈ సమస్యను మేం తేలిగ్గా తీసుకోలేదు. ఇప్పటికే దర్యాప్తునకు ఆదేశించాం. భవిష్యత్తులో ఇతర ఎయిర్లైన్స్ నుంచి ఇలాంటివి పునరావృతం కాకుండా మా చర్యలు ఉండనున్నాయి. భారతదేశంలో కొత్త విమానయాన సంస్థ ప్రారంభం కావడానికి ఇదే మంచి తరుణం. పోటీ సంస్థలు ఏర్పాటయ్యేలా చర్యలు జరపనున్నాం" అని మంత్రి రాజ్యసభలో పేర్కొన్నారు. ఈ రోజు పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే ఇండిగో సంక్షోభంపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందన వచ్చింది. ఇదిలావుంటే, ఇండిగో వ్యవహారంపై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. కొద్దిరోజులుగా సేవల్లో అంతరాయానికి గల కారణాలను విచారించనుంది. బాధ్యులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. మొత్తం నలుగురు సభ్యులతో కూడిన కమిటీని పౌర విమానయాన శాఖ ఏర్పాటుచేసింది. ఈ కమిటీలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సంజయ్, కె బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్సిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్స్పెక్టర్ లోకేష్ రాంపాల్ ఉన్నారు. వీరు భవిష్యత్తులో ఎలాంటి అంతరాయాలు చోటుచేసుకోకుండా కొన్ని సిఫార్సులు కూడా చేయనున్నారు.

## ఇండిగో సమస్య పరిష్కారం దిశగా కేంద్రం



ఇండిగో సంక్షోభంపై దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సోమవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. సర్వీసుల్లో తీవ్ర అంతరాయాన్ని ఇప్పటికే పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం, దాని పరిష్కారం దిశగా చర్యలు ప్రారంభించిందని ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అది తీవ్రమైన అంశమే, భారీ సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం సకాలంలో చర్యలు ప్రారంభించిందని మా దృష్టికి వచ్చింది" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. గత కొన్ని రోజులుగా ఇండిగో తన సర్వీసులు రద్దు చేస్తోందని, దాంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంతరాయాల గురించి ప్రయాణికులకు సమాచారం ఇవ్వలేదన్నారు. కాగా, ఈ నెల 2వ తేదీన మొదలైన ఇండిగో సంక్షోభం ఇప్పటికీ కొనసాగుతోంది. దాంతో ఇటు ప్రయాణికులు, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ సంస్థ తీవ్ర స్పందనను ఎదుర్కొంటోంది. విమానయాన సిబ్బంది పని గంటలపై పరిమితులు (ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్స్..ఎఫ్డీటీఎల్) విధిస్తూ 2024 జనవరిలో జారీ చేసిన నిబంధనలను ఈ నవంబరు 1 నుంచి అన్ని విమానయాన సంస్థలు సరిగా అమలుచేసినప్పటికీ ఒక్క ఇండిగోతోనే సమస్య వచ్చిందని పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్నాయుడు పేర్కొన్నారు. ఆ సంస్థ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడమే దీనికి కారణమన్నారు. ప్రయాణికులను ఇబ్బంది పెట్టిన ఇండిగో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు.



# జెలెన్‌స్కీయే సిద్ధంగా లేరు

**- శాంతి ప్రణాళిక అమలుకు పుతిన్ సిద్ధమే..**

**- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై ట్రంప్ సంచలన వ్యాఖ్య**

రష్యా- ఉక్రెయిన్ మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ఒప్పందంపై తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రణాళికకు మాస్కో ఆమోదం తెలిపిందని.. అయితే కీవ్ మాత్రం ఇంకా అంగీకరించడానికి సిద్ధంగా లేదని ట్రంప్ తెలిపారు. ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక.. 28 అంశాల ముసాయిదా ప్రతిపాదన. దీని ప్రకారం.. ఉక్రెయిన్ కొంత భూభాగాన్ని వదులుకోవాలి. అలాగే నాటో కూటమిలో చేరకూడదు. ఈ ప్రతిపాదనలు మాస్కో కీలక డిమాండ్లను నెరవేరుస్తున్నాయి. "రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కొంచెం సులభంగా ముగుస్తుందని నేను అనుకున్నాను. కానీ అది సులభం కావడం లేదు. మేము రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సహా ఉక్రెయిన్ నేతలతో మాట్లాడాము. అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనను ఇంకా చదవనందుకు నేను కొంచెం నిరాశ చెందాను" అని ట్రంప్ అన్నారు. రష్యా ఈ ప్రతిపాదనతో బాగానే ఉందని.. కానీ జెలెన్‌స్కీ దీనికి సిద్ధంగా ఉన్నారో లేదో నాకు కచ్చితంగా తెలియదని చెప్పారు. అతడి ప్రజలు దీన్ని ఇష్ట పడుతున్నారని.. కానీ ఆయన మాత్రం ఇందుకు సిద్ధంగా లేరని ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా- ఉక్రెయిన్ సంక్షోభాన్ని ముగించేందుకు తాను ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తరపునుంచి ఆమోదం లభించిందని, అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ మాత్రం ఇంకా సిద్ధంగా లేరని ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్ కొంత భూభాగాన్ని వదులుకోవాలని, నాటోలో చేరకూడదనే కీలక షరతులున్న 28 అంశాల ముసాయిదా ప్రతిపాదనకు రష్యా అంగీకరించింది. అయితే జెలెన్‌స్కీ ఈ ప్రతిపాదనను ఇంకా చదవకపోవడం నిరాశ కలిగించిందని ట్రంప్ పేర్కొన్నారు.

**క్రెమ్లిన్‌లో కీలక చర్చలు..**

గతవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, యూఎస్ అధికారి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్లతో క్రెమ్లిన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుతిన్ యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నారనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారని ట్రంప్ తెలిపారు. పుతిన్ విదేశీ వ్యవహారాల సలహాదారు యూరి ఉషాకోవ్ కూడా మంగళవారం జరిగిన చర్చలు సానుకూలంగా ఉన్నాయని, అయితే కొంత పని మిగిలి ఉందని పేర్కొన్నారు. గత నెలలో బహిర్గతమైన ఈ శాంతి ముసాయిదా ప్రతిపాదన రష్యాకు అనుకూలంగా ఉందని విమర్శలు ఎదుర్కొంది.

నాటోలో ఉక్రెయిన్ చేరకుండా నిరోధించడం, రష్యాను తిరిగి జీ8 కూటమిలో చేర్చడం వంటి మాస్కో డిమాండ్లను ఇది కలిగి ఉండడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ దీనికి ఒప్పుకోవడం లేదు. కానీ వీటిల్లో మరోసారి మార్పులు చేస్తామని.. ఇరు దేశాలకు అనుకూలంగా ఉండేలా చేస్తామని అధికారులు చెప్పారు.

# హెచ్1బీ.. వాళ్లకు కష్టకాలమే!

**కంటెంట్ మోడరేటర్లపై సూపర్ చెక్‌కు ట్రంప్ ఉత్తర్వులు**



అమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసా నిబంధనల్ని మరింత కఠినతరం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ పౌరుల వాక్ స్వాతంత్ర్యాన్ని సెన్సార్ చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్ మోడరేటర్లు, విదేశీ వాస్తవ తనిఖీదారులకు వీసా నిరాకరించేందుకు ట్రంప్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈమేరకు సెన్సార్‌షిప్‌నకు బాధ్యత వహించే లేదా అందులో భాగస్వామిగా ఉన్న ఏ దరఖాస్తుదారునైనా వీసాకు నిరాకరించాలని అక్కడి కాన్సులర్ అధికారులకు మెమో ద్వారా ఆదేశాలు జారీచేసింది. జర్నలిస్టులు, పర్యాటకులతో సహా అన్నిరకాల వీసాలకు ఈ నిబంధన వర్తిస్తుందని తెలిపింది. అయితే.. హెచ్-1బీ వీసాదారులపై ఇది ప్రధానంగా దృష్టి సారించనుండగా.. టెకీలు, ముఖ్యంగా భారత్‌వంటి దేశాలనుంచి దరఖాస్తు చేసుకునేవారిపై అధిక ప్రభావం చూపనుంది.

**కారణమిదే..**

వాషింగ్టన్ డీసీలో 2021 జనవరి 6న జరిగిన క్యాపిటల్ భవనం అల్లర్ల తర్వాత ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ ట్విటర్, ఫేస్‌బుక్ అకౌంట్లపై నిషేధం పడింది. ఇతర అమెరికన్ల ఖాతాలు ఈ రకమైన దుర్వినియోగానికి గురికాకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని అక్కడి విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. విదేశీయులు కంటెంట్ నియంత్రణను పర్యవేక్షించడాన్ని అనుమతిస్తే.. అది యూఎస్ ప్రజలను అవమానించినట్టు, అగౌరవపరచినట్టే అవుతుందని ఆయన అన్నారు.

**రుజువైతే తిరస్కరణే..**

యూఎస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో.. కంటెంట్ మోడరేటర్లు, వాస్తవ తనిఖీ-సమ్మతి, ఆన్‌లైన్ భద్రతవంటి కార్యకలాపాల్లో గతంలో లేదా ప్రస్తుతం పనిచేస్తున్న వారిపై అధిక ప్రభావం చూపనుంది. అలాంటి వారి వీసా దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని మెమో స్పష్టం చేస్తోంది. దరఖాస్తుదారుల వర్క్ ఎక్స్‌పీరియన్స్, లింక్డ్‌ఇన్ ప్రొఫైల్స్, పబ్లిక్ సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఎవరైనా దరఖాస్తుదారు.. అలాంటి సెన్సార్‌షిప్ కార్యకలాపాల్లో నిమగ్నమైనట్టు తేలితే.. వారి వీసాలను తిరస్కరించాలని మెమోలో పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానంతో.. ప్రపంచవ్యాప్తంగా టెక్ సంస్థలు, వాస్తవ తనిఖీ కార్యక్రమాలు, నియంత్రణ సంస్థలు, ఎన్జీఓలలో పనిచేస్తున్న వేలాది మంది నిపుణులను ప్రభావితం చేస్తుందని పారిశ్రామిక వర్గాలు పేర్కొంటున్నాయి.

# అప్పుడే.. చైనాపై ఆధిపత్యం సాధ్యం

**భారత్‌తో బంధం పెంచుకోవాలంటున్న అమెరికా వార్షిక డిఫెన్స్ పాలసీ**



ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో జరుగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం సాధించేందుకు భారత్‌తో సంబంధాలు బలోపేతం చేసుకోవాలని అమెరికా వార్షిక డిఫెన్స్ పాలసీ బిల్లు పేర్కొంది. 'ది నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ -2026ను కాంగ్రెషనల్ నేతలు ఆదివారం విడుదల చేశారు. దీనిలో అమెరికా రక్షణ మంత్రి భారత్‌తో డిఫెన్స్ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకుతీసుకెళ్లాలని సూచించారు. ఇందుకోసం విదేశాంగశాఖ మంత్రితో సమన్వయం చేసుకోవాలని వెల్లడించింది. అప్పుడే ఇండో-పసిఫిక్‌లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని వెల్లడించారు. ఇందుకు క్వాడ్ కూటమి వంటివి ఉపయోగపడతాయని వెల్లడించింది.

అమెరికా విదేశాంగ మంత్రి యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ సెక్యూరిటీ డైలాగ్‌వంటి సంప్రదింపుల వ్యవస్థను ఏర్పాటుచేయాలని సదరు బిల్లులో పేర్కొంది. ఇది భారత్-అమెరికా మధ్య 2008లో జరిగిన పౌర అణుఒప్పంద పురోగతిని సమీక్షించాలని సూచించింది. ఇక ఈ చట్టం అమల్లోకి వచ్చిన 180 రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి సంయుక్త అంచనాలను నివేదిక రూపంలో ఇవ్వాలని సూచించింది. అమెరికాలో ట్రంప్ రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత భారత్ అమెరికా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. భారత్‌పై 50శాతం అదనపు టారిఫ్లు, ట్రంప్ ప్రకటనలు, హెచ్-1బీ వీసాల ఫీజులు పెంపువంటి అంశాలు ఇరుదేశాల మధ్య దూరాన్ని పెంచాయి. దీనికితోడు ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత నుంచి క్వాడ్ కూటమి నిస్తేజంగా మారింది. కానీ, తాజాగా ది నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ -2026 భారత్ అవసరాన్ని నొక్కి చెప్పింది.

# త్వరలోనే గాజా కాల్పుల విరమణ

**రెండో దశ మొదలు: నెతన్యాహు**

కాల్పుల విరమణ ఒప్పందం రెండో దశ త్వరలోనే ప్రారంభం కానుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. హమాస్ ఇంకో బందీ మృతదేహాన్ని అప్పగించాల్సి ఉంది. అది పూర్తయితే రెండో దశ ప్రారంభమవుతుంది. ఈ దశలో హమాస్ నిరాయుధీకరణ, గాజా నిస్సైనికీకరణ, అంతర్జాతీయ దళాల మోహరింపు, పాలస్తీనా ప్రభుత్వాన్ని నడిపేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేతృత్వంలో అంతర్జాతీయ బోర్డు ఏర్పాటు.. తదితర అంశాలున్నాయి. నెతన్యాహు ఆదివారం ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిచ్ మెర్జ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నెతన్యాహు మాట్లాడుతూ.. "ఒప్పందంలో తొలి దశ పూర్తయినా, రెండో దశ అసాధ్యమని చాలామంది అంటున్నారు. ఈ సందర్భంగా ఒకటి చెప్పదలచుకున్నా. ఒప్పందంలో మూడో దశ కూడా ఉంది. అందులో భాగంగా గాజానుంచి తీవ్రవాదం దూరం చేయాలి. అది కూడా అసాధ్యమని చాలామంది అంటున్నారు. కానీ జర్మనీలో జరిగింది. జపాన్‌లో సాధ్యమైంది. గల్ఫ్ దేశాల్లో కూడా జరిగింది. గాజాలో కూడా జరుగుతుంది. అయితే అందుకు హమాస్‌ను నాశనం చేయాలి" అని పేర్కొన్నారు.

# సరిహద్దుల్లో మళ్లీ సైనిక ఘర్షణ

**- థాయి-కంబోడియా మధ్య యథాస్థితి**

**- ట్రంప్ చేయించిన శాంతి సంతకాలు విఫలమేనా?**

థాయిలాండ్- కంబోడియా సరిహద్దు మళ్లీ సైనిక ఘర్షణతో భగ్గుమంది. సోమవారం కంబోడియా దళాల దాడిలో ఓ థాయ్ సైనికుడు మృతి చెందడంతో ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి. థాయ్ వైమానిక దళం భారీగా దాడులు చేపట్టింది. కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబులు కురిపించింది. థాయిలాండ్ సైనిక ప్రతినిధి మేజర్ జనరల్ వింథాయ్ సువారే మాట్లాడుతూ సోమవారం తెల్లవారుజామున ఈ ఘర్షణ మొదలైనట్టు తెలిపారు. కంబోడియా దళాలు కాల్పులు మొదలుపెట్టినట్టు వెల్లడించారు. తమ దళాలకు చెందిన ఒక సైనికుడు ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు గాయపడినట్టు పేర్కొన్నారు. ఈ వాదనను కంబోడియా రక్షణ మంత్రిత్వశాఖ తోసిపుచ్చింది. థాయ్ దళాలే తొలుత ప్రహ్ విహియార్ ప్రావిన్స్‌లో కాల్పులు జరిపినట్టు పేర్కొంది. ఈ ఏడాది కౌలాలంపూర్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమక్షంలో థాయిలాండ్-కంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇది గడిచిన కొన్ని నెలలకే పరిస్థితి మళ్లీ యథాస్థితికి రావడం గమనార్హం. ట్రంప్ ఆపినట్టు చెప్పుకొనే 8 యుద్ధాల్లో థాయ్-కంబోడియా ఘర్షణ కూడా ఒకటి.

# నేటి నుంచి టీ20 సమరం

## దూకుడు మీద టీమిండియా - తిరిగి జట్టులోకి శుభ్‌మన్ గిల్

దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కోల్పోయిప్పటికీ, వన్డే సిరీస్‌ను చేజిక్కించుకున్న టీమిండియా.. ఈ 20 సిరీస్‌లోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. 0-2 తేడాతో టెస్ట్ సిరీస్‌ను కోల్పోయిన టీమిండియా, 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు టీ20ల వంతు వచ్చింది. కొంతకాలంగా టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ పరిమిత ఓవర్ల క్రికెట్లో .. ముఖ్యంగా టీ20 ఫార్మాట్లో మాత్రం మంచి ప్రదర్శన చూపిస్తోంది. టీ20ల్లో వరుస విజయాలతో జోరు మీదున్న భారత్.. అదే దూకుడు కనబర్చాలని అభిమానులు ఆశిస్తున్నారు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ సిరీస్ ఇరు జట్లకు కీలకంగా మారింది.

దక్షిణాఫ్రికాతో మొదటి టెస్ట్ సందర్భంగా గాయానికి గురైన శుభ్‌మన్ గిల్.. ప్రస్తుతం పూర్తి ఫిటినెస్ సాధించడంతో టీ20 జట్టుకు ఎంపికయ్యాడు. అభిషేక్ శర్మ లాంటి భీకర ఓపెనర్, 360 డిగ్రీల ఆటగాడు సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, సంజు శాంసన్, శుభమన్ గిల్ లాంటి బ్యాటర్లు, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ లాంటి ఆల్‌రౌండర్లతో టీమిండియా బ్యాటింగ్ లైన్ బలంగా ఉంది. జస్ప్రీత్ బుమ్రా, ఆర్షదీప్ సింగ్ కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి లాంటి వికెట్ టేకర్ బౌలర్లతో భారత జట్టు సమతూకంగా కనిపిస్తోంది.. వీరందరికీ అపారమైన ఐపీఎల్ అనుభవముండటం టీమిండియాకు కలిసొచ్చే అంశం.

**భారత్ దే పైచేయి!**

ఇప్పటివరకు టీమ్ ఇండియా, దక్షిణాఫ్రికా జట్లు 31 సార్లు టీ20ల్లో ముఖాముఖి తలపడ్డాయి.. ఇందులో 18 మ్యాచుల్లో భారత జట్టు విజేతగా నిలిచింది. 12 మ్యాచుల్లో సఫారీల జట్టు గెలిచింది. 1 మ్యాచ్లో మాత్రం ఫలితం తేలలేదు. ఇక స్వదేశంలో టీమిండియా 5 మ్యాచుల్లో విజయం సాధిస్తే, దక్షిణాఫ్రికా జట్టు 4 టీ20ల్లో విజేతగా నిలిచింది. దక్షిణాఫ్రికా గడ్డ మీద టీమ్ ఇండియా 9 మ్యాచుల్లో విజయం సాదించింది. సౌతాఫ్రికా.. భారత్‌లో భారత్ పై 6 మ్యాచుల్లో గెలిచింది. తటస్థ వేదికల్లో తలపడిన మ్యాచుల్లో టీమ్ ఇండియా 4 సార్లు జయకేతనం ఎగురవేస్తే.. దక్షిణాఫ్రికా 2 మ్యాచుల్లో విజయాన్ని సొంతం చేసుకుంది.




**ఐదు టీ20ల సిరీస్ షెడ్యూల్**

తొలి టీ20 డిసెంబర్ 9 (కటక్), రెండో టీ20 - డిసెంబర్ 11 (ముల్లాన్‌పూర్), మూడో టీ20 - డిసెంబర్ 14 (ధర్మశాల), నాలుగో టీ20 - డిసెంబర్ 17 (లక్నో), ఐదో టీ20 - డిసెంబర్ 19 (అహ్మదాబాద్).

**సుందర్‌పై వేటు**

సౌతాఫ్రికాతో తొలి టీ20 ఆడే భారత తుది జట్టుపై పలు వార్తలు వస్తున్నాయి. ఓ జాతీయ మీడియా నివేదిక ప్రకారం తొలి టీ20 కోసం కటక్‌లోని బారాబతి స్టేడియంలోని పిచ్‌ను ఎర్రమట్టితో తయారు చేసినట్లు సమాచారం. దీంతో ఈ వికెట్ స్పిన్నర్ల కంటే పేసర్లకు ఎక్కువగా అనుకూలించే అవకాశముంది. దీంతో భారత్ ఇద్దరు స్పిన్నర్లతో మాత్రమే బరిలోకి దిగే అవకాశముంది. దీంతో గత కొన్ని మ్యాచ్‌లగా మూడో స్పిన్నర్‌గా ఉన్న వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడనున్నట్లు తెలుస్తోంది. అతడి స్థానంలో పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబేకి చోటు దక్కనున్నట్లు టాక్. ఇక సీమర్లుగా అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా దాదాపు ఉంటారు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య ఉండనే ఉన్నాడు. ఒకవేళ అవసరమైతే శివమ్ దూబేతో బౌలింగ్ చేయిస్తారు. ఇదే సమయంలో స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు చోటు దక్కే అవకాశాలు కూడా చాలా తక్కువగా ఉన్నాయని సమాచారం.

భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, సంజు శాంసన్, జస్ప్రీత్ బుమ్రా. వరుణ్ చక్రవర్తి. అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందం



## అజిలిటాస్‌తో కోహ్లి ఒప్పందం

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి.. స్పోర్ట్స్ వేర్ సంస్థ అజిలిటాస్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారాడు. పూమాతో సుదీర్ఘకాలంగా ఉన్న ఒప్పందాన్ని ఈ ఏడాది ప్రారంభంలో కోహ్లి రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా అజిల్‌టాస్‌తో ఒప్పందం చేసుకున్న విషయాన్ని 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసిన వీడియోలో విరాట్ ధ్రువీకరించాడు. కోహ్లి 2017లో పూమాతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. అలాగే సొంతంగా వన్ 8 అనే కంపెనీని కూడా ప్రారంభించాడు. ఇది స్పోర్ట్స్‌వేర్, ఫుట్‌వేర్, దుస్తులు వంటి విభాగాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది. పూమాతో సుదీర్ఘకాలంగా ఉన్న ఒప్పందాన్ని ఈ సంవత్సరం ప్రారంభంలో కోహ్లి రద్దు చేసుకున్నాడు.

అజిలిటాస్‌ను అభిషేక్ గంగూలీ ప్రారంభించాడు. అతడు గతంలో పూమా ఇండియా, సౌత్‌ఈస్ట్ ఆసియాకు మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేశాడు. అజిలిటాస్ కోసం పూమా ఆఫర్ చేసిన రూ.300కోట్ల ఒప్పందాన్ని విరాట్ తిరస్కరించినట్లు తెలుస్తోంది. 'అజిలిటాస్ ఆఫర్ వచ్చినప్పుడు.. దాని తయారీ సామర్థ్యాలు, తనకున్న నైపుణ్యం, దీనిలోకి వచ్చే వ్యక్తులు ఎలాంటి వారో నాకు అభిషేక్ గంగూలీ అర్థమయ్యేలా చెప్పారు. ఇది పెద్ద విషయంగా మారవచ్చని అనుకున్నాను. నేను కూడా ఇందులో భాగం కావాలని కోరుకున్నాను. దీన్ని మన సొంత వ్యక్తులు రూపొందించారని విరాట్ వివరించాడు.

**గతంలోనే పెట్టుబడులు..**

విరాట్ గతంలోనే అజిలిటాస్‌లో రూ.40కోట్ల పెట్టుబడులు పెట్టారు. నూతన ఒప్పందం ప్రకారం.. కోహ్లీ సొంత కంపెనీ వన్8 ఉత్పత్తులు అజిలిటాస్ ద్వారా మార్కెట్‌లోకి అందుబాటులోకి రానున్నాయి. కాగా వన్8ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చేందుకు కోహ్లి ప్రయత్నిస్తున్నాడు.

## తొలి టీ 20లోనే బరోడా బ్యాటర్ సెంచరీ

### - పాక్ ఆటగాడి రికార్డు సమం

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా ఆటగాడు అమిత్ పాసి రికార్డు సృష్టించాడు. హైదరాబాద్‌లోని జింఖానా మైదానం వేదికగా సోమవారం బరోడా, సర్వీసెస్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో బరోడా వికెట్ కీపర్ బ్యాటర్ అమిత్ పాసి.. తన తొలి టీ20 మ్యాచ్లోనే అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అతడు సెంచరీతో (114) సత్తా చాటాడు. దీంతో సియాల్ కోట్ స్టాలియన్స్ జట్టు తరపున మే 2015లో తన తొలి మ్యాచ్‌లోనే 48 బంతుల్లో 114 పరుగులు చేసిన పాకిస్థాన్ క్రికెటర్ బిలాల్ ఆసిఫ్‌తో సమంగా నిలిచాడు.

అలాగే అరంగేట్ర మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన మూడో భారత బ్యాటర్‌గా అమిత్ పాసి రికార్డు సృష్టించాడు. అంతకు ముందు 2019లో చండీగఢ్ తరపున శివమ్ భాంబ్రి హిమాచల్ ప్రదేశ్‌పై 106 పరుగులు చేశాడు. అలాగే 2010లో హైదరాబాద్ తరపున అక్షత్ రెడ్డి, ముంబయిపై 105 పరుగులు




చేశాడు. అయితే ఈ మూడు సెంచరీలు కూడా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనే రావడం విశేషం.

ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన అమిత్‌పాసి 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీ, 44 బంతుల్లోనే సెంచరీ చేశాడు. చివరికి 55 బంతుల్లో 114 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. బరోడా జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. తొలుత టాస్ గెలిచిన బరోడా మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. అమిత్ పాసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. వి.సొలంకి (25), భాను పనియా (28లి) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు పెద్దగా పరుగులు చేయలేదు. సర్వీసెస్ బౌలర్లలో అభిషేక్ తివారీ 3, మోహిత్ రాథే, రవి చౌహాన్ తలో వికెట్ తీసుకున్నారు.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సర్వీసెస్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 207 పరుగులు మాత్రమే చేయగలిగింది. కున్వర్ పాథక్ (51), రవి చౌహాన్ (51) అర్ధ సెంచరీలు చేశారు. మోహిత్ అహ్లావత్ (41), నకుల్ శర్మ (24) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. బరోడా బౌలర్లలో రాజ్ లింబనీ 3, సఫ్వాన్ పటేల్ 2, మహేష్ పితియా, చింతల్ గాంధీ తలో వికెట్ తీసుకున్నారు.

## ప్రతీకా రావల్‌కు రూ.1.5 కోట్ల పురస్కారం



మహిళల వన్డే వరల్డ్ కప్ 2025లో అద్భుత ప్రదర్శనలు చేసిన, భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యురాలు ప్రతీకా రావల్‌కు ఢిల్లీ ప్రభుత్వం రూ.1.5 కోట్ల రివార్డ్ అందించింది. మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో అద్భుత ప్రదర్శన చేసి టీమిండియా విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. సెమీ ఫైనల్‌కు ముందు గాయం కారణంగా అనూహ్యంగా జట్టుకు దూరం అయినా.. లీగ్ దశలో అద్భుత సెంచరీలతో ప్రతీకా రావల్ ఆకట్టుకుంది తాజాగా ఈమెకు ఢిల్లీ ప్రభుత్వం రూ.1.5కోట్ల రివార్డ్ అందించింది. ఈ విషయాన్ని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రతీకా రావల్ ఢిల్లీ యువ శక్తికి తార్కాణం. నూతన భారత దేశ స్త్రీ శక్తికి సజీవ స్వరూపం. ఆమె ప్రయాణం ఢిల్లీ కలలకు ప్రాణం ఇవ్వడమే కాకుండా, వాటికి రెక్కలు తొడిగింది.. అని రేఖా గుప్తా కొనియాడారు. రివార్డ్ అందించే సందర్భంగా జరిగిన సమావేశంలో ఢిల్లీ విద్యాశాఖ మంత్రి ఆశిష్ సూద్, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రోహన్ జైట్లీ పాల్గొన్నారు. మహిళల వన్డే వరల్డ్ కప్‌లో ప్రతీకా రావల్ బ్యాటింగ్‌లో రాణించింది.టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధానతో కలిసి మంచి భాగస్వామ్యాలు నమోదు చేసింది.ఆమె ఏడు మ్యాచుల్లో 305పరుగులు చేసి, అత్యధిక రన్స్ సాధించిన బ్యాటర్ల జాబితాలో మూడో స్థానంలో నిలిచింది అయితే సెమీఫైనల్‌కు ముందు బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడి అనూహ్యంగా టోర్నీకే దూరమైంది.అయితే గాయం కారణంగా జట్టుకు దూరమైన ప్రతీకా రావల్‌కు కూడా ఐసీసీ ఛైర్మన్ జైషా చొరవతో విన్నింగ్ మెడల్ దక్కింది.

## కేఎస్‌సీఏ అధ్యక్షుడిగా వెంకటేష్ ప్రసాద్



టీమిండియా మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ప్రసాద్ నేతృత్వంలోని ప్యానెల్ దాదాపు అన్ని పదవులను గెలుచుకుంది. బ్రిజేశ్ పటేల్ మద్దతు పొందిన కేఎన్ శాంత్ కుమార్‌పై 191 ఓట్ల తేడాతో ప్రసాద్ గెలుపొందారు. ప్రసాద్‌కు 749, శాంత్ కుమారు 558 ఓట్లు వచ్చాయి. మరో భారత మాజీ క్రికెటర్ సుజిత్ సోమసుందర్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వినోద్ శివప్పపై ఆయన 719-588 ఓట్ల తేడాతో గెలుపొందారు. కార్యదర్శి పదవిని సంతోష్ మీనన్ తిరిగి దక్కించుకున్నాడు. ఈఎస్ జైరామ్ పై 675-632 ఓట్ల తేడాతో గెలుపొందాడు. ట్రెజరర్ పోస్టును బీఎన్ మధుకర్ దక్కించుకున్నాడు. ఎంఎస్ వినయ్‌పై 736-571 ఓట్ల తేడాతో గెలుపొందాడు. ఇలా దాదాపుగా ప్రతి పదవిని వెంకటేశ్ ప్రసాద్ నేతృత్వంలోని ప్యానెలే దక్కించుకుంది.


# ఇష్యూ క్లియర్..

## డిసెంబర్ 12న అఖండ-2?



బాలకృష్ణ అభిమానులతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2'. ఆర్థిక ఇబ్బందుల వల్ల చివరి నిమిషంలో వాయిదా పడిన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా? అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియరైందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా సినిమాల ఆర్థిక ఇబ్బందుల గురించి ఆయన మాట్లాడారు. "ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ-2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్మెంట్ కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పుడు 'అఖండ-2' ఇష్యూ కూడా క్లియరైంది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశముంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు" అని అన్నారు. "సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే.. ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుంది" అని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు.

# శంబాల.. ప్రామిసింగ్ సినిమా






'శంబాల' చిత్రం ఏ ఒక్కరినీ నిరాశపర్చదని, అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందని కథానాయకుడు ఆది సాయికుమార్ అన్నారు. ఆయన హీరోగా యుగంధర్ ముని దర్శకత్వంలో నటించిన 'శంబాల' ఈనెల 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం భీమవరంలో సందడి చేసింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో నటుడు ఆది మాట్లాడుతూ.. కంటెంట్ బాగుంటేనే జనాలు థియేటర్లకు వస్తున్నారని, అలాంటి డిఫరెంట్ కంటెంట్‌తో మీ ముందుకు వస్తున్నామన్నారు. ట్విస్టులు, టర్న్లు, సైన్స్, మూఢ నమ్మకాలు ఇలా అన్నింటినీ అద్భుతంగా చిత్రీకరించారని పేర్కొన్నారు. 1980నాటి పల్లెటూరి వాతావరణంలో ఈ కథ కొనసాగుతుందని, మూఢనమ్మకాలతో నిండిన ఆ గ్రామంలో జరిగే అతీంద్రియ పరిణామాలు ప్రేక్షకులకు ఆసక్తి కలిగించేలా ఉంటాయన్నారు. భౌగోళిక శాస్త్రవేత్తగా ఓ ఛాలెంజింగ్ పాత్రలో నటిస్తున్నట్టు ఆది చెప్పారు. ఈనెల 25న విడుదలవుతున్న చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరారు. హీరోయిన్ అర్చన మాట్లాడుతూ.. 'శంబాల'లాంటి అద్భుతమైన చిత్రంలో మంచి పాత్రను పోషించడం ఆనందంగా ఉందన్నారు. తనను నమ్మి ఇంత గొప్ప పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగు సినిమా చరిత్రలో ఎన్నడూ చూడని కథాంశంతో సినిమా తీశారన్నారు. ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు భీమవరం శ్రీమావుళ్లమ్మ అమ్మవారిని ఆది, అర్చనఅయ్యర్, నటులు ఇంద్రనీల్ దర్శించుకున్నారు.

# వందకోట్ల క్లబ్‌లోకి.. ధురంధర్



బాలీవుడ్ నటుడు రణ్వీర్ సింగ్ తాజా చిత్రం 'ధురంధర్'. ఆదిత్యదర్ దర్శకత్వం వహించిన సినిమా కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. మూడు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో స్థానం సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సినీ విశ్లేషకుడు తరణ్ ఆదర్శ్ పోస్ట్ పెట్టారు. అన్ని అంచనాలను సినిమా తలకిందులు చేసిందని తెలిపారు. అత్యంత భారీ రన్ టైమ్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చిన సినిమా అంచనాలను అందుకోవడంలో విజయం సాధించింది. బాలీవుడ్‌లో 17ఏళ్ల తర్వాత 3.34 గంటల రన్‌టైంతో విడుదలైన సినిమా.. మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.106 కోట్లు వసూలు చేసింది. రణ్‌వీర్ కెరీర్లోనే అత్యంత వేగంగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రంగా నిలిచింది.

కథేంటంటే: 1999లో జరిగిన ఐసీ-814 విమాన హైజాక్, 2001 భారత పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడి ఘటనల తర్వాత భారత ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ అజయ్ సన్యాల్ (మాధవన్) ఓ కీలక నిర్ణయం తీసుకుంటాడు. పాకిస్థాన్‌ను చావుదెబ్బ కొట్టేందుకు ఆ దేశంలోని ఉగ్రవాద సంస్థల్ని సమూలంగా అంతం చేసేందుకు ఆపరేషన్ ధురంధర్ పేరిట రహస్య మిషన్‌కు శ్రీకారం చుడతాడు. ఈ మిషన్‌లో భాగంగా పంజాబ్‌లో జైలు జీవితం గడుపుతున్న కుర్రాడిని భారత ఏజెంట్‌గా హమ్జా (రణ్వీర్ సింగ్) అనే మారుపేరుతో పాక్‌లోకి పంపుతాడు. మరి తర్వాత ఏమైంది? రహస్య ఏజెంట్‌గా శత్రు దేశంలో అతడి ప్రయాణం ఎలా సాగింది? అక్కడ ఎదురైన సవాళ్లేంటి? కరాచీని అడ్డాగా చేసుకొని ఉగ్రవాద ముఠాల్ని పెంచి పోషిస్తున్న రెహమాన్ బలోచ్ (అక్షయ్ ఖన్నా)ని ఎలా అంతం చేశాడు? ఉగ్ర ముప్పునుంచి దేశాన్ని రక్షించేందుకు ఎలాంటి సాహసాలు చేశాడు? ఈ కథలో సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ పాత్రలకున్న ప్రాధాన్యం ఏంటి? అన్నదే కథ.

# తొలి సినిమాతోనే.. చాలా నేర్చుకున్నా



'ఉప్పెన'తో యువ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన అందాల భామ కృతిశెట్టి. వైష్ణవ్ తేజ్ కథానాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందిన మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. 'బేబమ్మ'గా కృతి నటన, అందం అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం కార్తికి జోడీగా కృతి నటిస్తున్న చిత్రం 'అన్నగారు వస్తారు'. డిసెంబరు 12న మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కృతిశెట్టి ఆసక్తికర విషయాలు పంచుకుంది. 'ఉప్పెన' చేస్తున్న సమయంలో ఒత్తిడి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు చెప్పారు.

"ఉప్పెన చేసే సమయంలో చాలా విషయాలు నేర్చుకున్నా. ఆ సినిమా నా జీవితాన్ని మార్చేసింది. షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు గ్రహించా. ఎప్పుడూ కూడా 'ఇది చేయడం కష్టం' అని చెప్పలేదు. కానీ, ఒక నటిగా సినిమా విషయంలో నాకు కొన్ని అంచనాలున్నాయి. దాంతో ఒత్తిడి ఉండేది. నటన అనేది నిజంగా డిమాండ్ ఉన్న పనే. అన్నింటికీ సిద్ధమై ఉండాలి. కానీ, నా తల్లిదండ్రులకు, నాకు సినిమా గురించి పెద్దగా తెలియదు. ఒత్తిడి కారణంగా ఆ సమయంలో విపరీతంగా జుట్టు రాలిపోయేది.

చర్మ సంబంధ సమస్యలు చుట్టుముట్టాయి. ఈ విషయం అమ్మానాన్నలకు తెలిసి, 'కష్టంగా ఉంటే ఇక సినిమాల్లో చేయొద్దు' అన్నారు. దీంతో సినిమా జర్నీ ఆపేద్దామనుకున్నా. ఎందుకంటే పరిస్థితులను సమన్వయం చేసుకునే సామర్థ్యం అప్పటికి నాకు లేదు. 'ఉప్పెన'ను ఎంతోమంది ప్రేక్షకులు ఆదరించారు. వాళ్ల చూపిన ప్రేమతోనే సినిమాల్లో నటించాలని అనుకున్నా" అని కృతిశెట్టి చెప్పుకొచ్చింది. చాలా చిన్న వయసులోనే క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నట్టు చెప్పింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో తనపై వచ్చిన విమర్శలు, పోస్టులు ఎంతో చాలా బాధ కలిగించాయని కన్నీటి పర్యంతమైంది. నటన అంటేనే భావోద్వేగంగా ఎంతో శ్రమపడాల్సి వస్తుందని, మన చేతిలోలేని విషయాలకు కూడా మననే నిందించినప్పుడు అది ఇంకా ఎక్కువగా బాధిస్తుందని వాపోయింది. అలాంటి సమయంలో తన తల్లి ఎంతో అండగా ఉన్నారని చెప్పింది.

# గోదావరి సంస్కృతికి 'ఓం శాంతి' ప్రతిబింబం

'ఓం శాంతి శాంతి శాంతిః' మూవీ పూర్తి రీమేక్ కాదని, మలయాళ సినిమాలోని ఆత్మను మాత్రమే తీసుకుని తెలుగు నేటివిటీకి అనుగుణంగా మార్చామని దర్శకుడు, నటుడు తరుణ్ భాస్కర్ అన్నారు. ఈషా రెబ్బాతో కలిసి ఆయన నటించిన తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. సజీవ్ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సోమవారం చిత్ర బృందం టీజర్‌ను విడుదల చేసింది. సినిమా మొదటి ఐదు నిమిషాలు చూడగానే రీమేక్‌ను కూడా మర్చిపోతారని తరుణ్ భాస్కర్ ఈ సందర్భంగా అన్నారు. సినిమా మనకి మరో జీవితం జీవించే అవకాశాన్ని ఇస్తుంది. చాలామంది ఇది రీమేక్ కదా మళ్లీ ఎందుకు చూడాలనే అభిప్రాయం ఉంది. 'విజయ్ సుపెరుం పౌర్ణమియుం' మలయాళంలో వంద రోజులు ఆడిన సినిమా. అక్కడి ప్రేక్షకులు చాలా ఆదరించారు. అది 'పెళ్లిచూపులు' రీమేక్. ఇటీవల కాలంలో గోదారి యాస, కల్చర్‌కి ఒక సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చిన సినిమా 'ఓం శాంతి' అవుతుంది' అని తరుణ్ భాస్కర్ అన్నారు.

ఈ సందర్భంగా అమర గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ప్రతిష్ఠ వివాదంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు తరుణ్ భాస్కర్ స్పందిస్తూ "ఈ విషయంలో నా అభిప్రాయాన్ని తెలియజేస్తా. పాలనపరంగా మనం వేరుగా ఉండవచ్చు. సంస్కృతి, సంప్రదాయాల పరంగా మాత్రం మనమంతా ఒక్కటే. అందరి భావోద్వేగాలు ఒక్కటే. ఊహాజనిత అడ్డుగోడలు మనల్ని వేరు చేయలేవు. ఆంధ్రా, తెలంగాణ అని కాకుండా మనదేశంలో గొప్ప నటీనటులు, టెక్నీషియన్లు ఉన్నారు. రెండు రాష్ట్రాల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. రాజమండ్రి నాది.. వరంగల్ నాది.. సినిమా ద్వారా అందరికీ ప్రేమను పంచుదాం' అని సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో కథానాయిక ఈషా రెబ్బ, నటుడు బ్రహ్మాజీ, నిర్మాత సృజన్, రచయిత నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రైలర్‌తోనే భయపెడుతున్న ఈషా

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న మూవీ డిసెంబరు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దీని ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. 'మీరు ఇప్పటివరకూ చూడని, ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది' అనే డైలాగులు భయపెట్టేలా ఉన్నాయి.

